

16లో...

## 28న భద్రాద్రి రాముడి దర్శనార్థం రానున్న భారత రాష్ట్రపతి

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డా.వినీత్


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



మంగళవారం 20, డిసెంబర్ 2022 | 16 పేజీలు





# ఆంజనేయ ప్రసాద్ హస్తం?

నకిలీ ముద్రలతో వెలుగుచూసిన కొత్తకోణం

తెరపైకి ప్రముఖ రియల్టర్ పేరు

ముద్రలతో పాటు కార్యదర్శి సంతకాలు కూడా ఫోర్జరీ

నూటికి 90 శాతం రిజిస్ట్రేషన్లలో నకిలీ డాక్యుమెంట్లు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చెక్కుచెదరని ఆధారాలు

ఖమ్మం జిల్లా చరిత్రలోనే కళ్ళు చెదిరే అక్రమం

2లో...

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ఒకటి కాదు.. రెండు కాదు.. వందల కొద్ది నకిలీ డాక్యుమెంట్లు... నకిలీ ముద్రలు... ఫోర్జరీ సంతకాలు.. ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో గతంలో ఏనాడు జరగని అక్రమమిది. రిజిస్ట్రేషన్‌లు రద్దు అయితే వేలాది మంది కొనుగోలుదారుల జీవితాలు తలక్రిందులవుతాయని తెలిసి కూడా నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖను నిలువునా దగా చేశారు. బదిలీ అయిన కార్యదర్శి పేరుతో ముద్రలు సృష్టించి సర్కార్‌కే మస్కా కొట్టారు. ఒకే ముద్ర.. ఒక్కటే సంతకంతో మూడేళ్ళపాటు రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నా సంబంధిత అధికారులు నిద్రలేవలేకపోయారు. ప్రస్తుతం ఈ గుట్టు రట్టు కావడంతో ఇంతటి చీటింగ్‌పై ప్రభుత్వం విచారణకు ఆదేశించే అవకాశం ఉండటంతో అన్నీ తెలిసి మౌనంగా ఉన్న అధికారులు ఇప్పుడు పరుగులు ప్రారంభించారు. కాగా ఇవే నకిలీ డాక్యుమెంట్లు సమర్పించిన వారిలో ప్రముఖ రియల్టర్ ఆంజనేయప్రసాద్ పై కూడా ఆరోపణలు వస్తుండడం సంచలనం రేపుతుంది.



### నకిలీ డాక్యుమెంట్లపై సమగ్ర విచారణ

### : ఇంచార్జ్ డిపిఓ ఇంజం వెంకట అప్పారావు

ఏదులాపురం గ్రామ పంచాయతీలో కార్యదర్శి నాగరాజు పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ అనుమతులపై సమగ్ర విచారణ జరుపుతామని జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఇంజం వెంకట అప్పారావు తెలిపారు. ఈ వ్యవహారం తమ సిబ్బందికి తెలిసి జరిగిందా తెలియక జరిగిందా అన్నది ధృవీ కరించుకున్న తర్వాత చర్యలు ఉంటాయని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. రియల్టర్‌లకు కొమ్ముకాస్తూ అక్రమాలకు సహకరించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నకిలీ డాక్యుమెంట్ల పరిశీలన తర్వాత తదుపరి చర్యలకు సంబంధించి వివరాలు తెలియజేస్తామని అన్నారు.



# భద్రాద్రి బంద్ సంపూర్ణం

స్తంభించిన వాణిజ్య కార్యకలాపాలు

వేకువజాము నుండే సంపూర్ణ బంద్‌కు మద్దతు పలికిన భద్రాద్రి ప్రజలు

అధికారపక్షం మినహా అన్ని పక్షాలు ఒక తాటిపైకి జీవో నెంబర్ 45 రద్దుకు పోరాటం

భద్రాద్రి నిరసన సెగలు ప్రగతిభవన్‌ను తాకినట్టేనా

బంద్ విజయవంతంతో కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

భద్రాద్రి అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో పోరాటం చేయాలని అఖిలపక్షం నిర్ణయం

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు ముక్కలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను నెంబర్ 45ను తీసుకురావడంపై వ్యతిరేకిస్తూ సోమవారం భద్రాచలం పట్టణ వ్యాప్తంగా స్వచ్ఛందంగా అఖిలపక్షం బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. అఖిలపక్షం ఆధ్వర్యంలో వేకువజాము నుండే వివిధ పార్టీల కార్యకర్తలు ప్రజాసంఘాలు ట్రేడ్ యూనియన్ నాయకులు, వర్తక సంఘం నాయకులు, మహిళా సంఘాలు భద్రాచల పట్టణ ప్రధాన వీధులలోకి చేరుకుని ప్రజలకు జీవో నెంబర్ 45 వలన భద్రాచలానికి కలిగే నష్టాన్ని



2 లో..



2లో...

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

### వ్యకాస మహాసభను జయప్రదం చేయండి

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

ప్రజల పక్షాన పోరాడేది ఒక్క ఎర్రజెండానే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు ఉన్నంతకాలం సీపీఎం ఉంటుందన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెల్దారుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సమస్యల కోసం పోరాడి, సమస్యలు పరిష్కారమయ్యే వరకు కొట్లాడి సాధించేది సీపీఎం అని తెలిపారు. రాజకీయాలంటే డబ్బు, అధికారం, ఓట్లు, సీట్లు కాదన్నారు. ప్రజల పక్షాన న్యాయం కోసం నిలబడి

# ఆంజనేయప్రసాద్ హస్తం?

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం రూరల్ మండలంలోని గ్రామాలు కొంతకాలం ఖమ్మం కార్పొరేషన్‌లో విలీనం కాగా అందులో ఏదులాపురం గ్రామ పంచాయతీ కూడా ఉంది. అయితే ఏదులాపురం ప్రాంతంలో అధికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుండగా అందుకు సంబంధించిన లేఅవుట్ అనుమతుల కోసం కొందరు దొడ్డిదారులు వెతుక్కున్నారు. గతంలో ఏదులాపురం గ్రామ కార్యదర్శిగా పనిచేసి వెళ్లిన నాగరాజు పేరుతో నకిలీ ముద్రలు సృష్టించి, అతని సంతకం ఫోర్జరీ చేయడం ద్వారా పాత తేదీలతో లేఅవుట్, ఇంటి నెంబర్లకు సంబంధించిన డాక్యుమెంట్లు సృష్టించి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేయించుకున్నారు. కాగా ఒకరిద్దరు మోసగాళ్ళు చేసిన ఈ వ్యవహారం ప్రముఖ రియల్టర్ వరకు చేరడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఖమ్మం రూరల్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా భూ వ్యాపారంలో పేరు ప్రఖ్యాతులు కలిగిన ప్రముఖ రియల్టర్ ఆంజనేయ ప్రసాద్ హస్తం కూడా నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారంలో ఉన్నట్లు తెలుస్తుండటాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఖమ్మం రూరల్ మండలంలో అధికశాతం ఆంజనేయప్రసాద్‌కు చెందిన వెంచర్లు అధికంగా ఉండగా ఆ సంస్థకు ఉన్న మంచిపేరు దృష్ట్యా కొనుగోలుదారులు ఎక్కువగా ఈ వెంచర్లలోనే ప్లాట్లు, ఇళ్ళు కొనుగోలు చేస్తూ వచ్చారు. అయితే ప్రస్తుతం వెలుగు చూస్తున్న నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణంలో ఆయన పేరు కూడా వినిపిస్తుండటం కొనుగోలుదారులను నిద్రకు దూరం చేస్తోంది. చిన్నా చితక వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లతో ప్రభుత్వాన్ని చీట్ చేయడం మాటెలా ఉన్నా, భూ వ్యాపారంలో నమ్మకానికి మారుపేరుగా పేరు పొందిన సదరు ఆంజనేయప్రసాద్ వెంచర్లలోని ప్లాట్లు, ఇళ్ళ రిజిస్ట్రేషన్‌లు కూడా అధిక శాతం నకిలీ డాక్యుమెంట్స్‌తోనే జరిగినట్లు తెలుస్తుండటం రూరల్‌లో సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రధానంగా గత నాలుగేళ్ళుగా ఒకే ముద్ర, ఒకే సంతకంతో లేఅవుట్ పర్మిషన్‌లు,ఇంటి నెంబర్ల కేటాయింపులు జరుగుతున్నా ఈ వ్యవహారాన్ని అధికారులెవరూ పెద్దగా పట్టించుకోకపోవటంతో ఈ విషయం వెలుగు చూడకపోవడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఫోర్జరీ డాక్యుమెంట్ల వ్యవహారంపై వార్త దినపత్రికలో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం స్పందించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతంలో ఎన్నడూ చూడని కళ్ళు చెదిరే అక్రమం ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భద్రంగా ఉన్న ఆధారాల సాక్షిగా వెలుగు చూడబోతోంది.అయితే ఈ నకిలీ డాక్యుమెంట్లతో వందల కొద్ది రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూరినత చేసుకున్న జాబితాలో సదరు ప్రముఖ రియల్టర్ పేరు కూడా తెరపైకి రావడాన్ని మాత్రం ఆ సంస్థను నమ్ముకొని ప్లాట్లు, ఇళ్ళు కొనుగోలు చేసిన వారు ఆందోళనకు గురవుతున్నారు. నకిలీ డాక్యుమెంట్లతో వేల కొద్ది రిజిస్ట్రేషన్‌లు జరిగినట్లు తెలుస్తుండటంతో ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సదరు ప్రముఖ రియల్టర్ పాత్ర కూడా ఉండటంతో నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.

# భద్రాద్రి బంద్ సంపూర్ణం

(మొదటి పేజీ తరువాయి..)

వివరిస్తూ సంపూర్ణ బంద్‌కు మద్దతు కోరారు. ప్రజల నుండి అనూహ్య స్పందన రావడంతో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఒకానొక సమయంలో ప్రజలు వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు భద్రాచలం ఆర్టీసీ డిపో గేట్ల వద్ద బస్సులు నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జేఏసీ నాయకులు కొంత సమయం తరువాత ప్రయాణికులకు ఇబ్బంది కలుగకూడదని అడ్డుకున్న బస్సులను పంపించడం జరిగింది. ప్రజల మద్దతుతో జరిగిన బంద్ కావడంతో ఎక్కడా ఎటువంటి చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంపూర్ణబంద్ జరగడం హర్షించదగ్గ విషయం.

**-అధికారపక్షం మినహా మిగిలిన అన్ని పక్షాలు ఒక తాటిపైకి వచ్చి జీవో నెంబర్ 45 రద్దుకు పోరాటం**

సోమవారం భద్రాచలం పట్టణంలో తలపెట్టిన బంద్‌కు అధికార పార్టీ (బిఆర్ఎస్) దూరంగా ఉన్నది. పరిపాలనా సౌలభ్యం కొరకు చిన్న చిన్న పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజలకు అతిదగ్గరగా సేవలను అందించడమే మా పార్టీ ధ్యేయమని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులకు అఖిలపక్షం నాయకుల నుండి అనేక విమర్శలు ఎదురయ్యాయి. ఈ బంద్‌కు ప్రజల నుండే సంపూర్ణమద్దతు రావడంతో అధికార పార్టీ నాయకులు కూడా శాంతియుతంగా ఉండి ఎటువంటి ఘర్షణ వాతావరణం కలుగకుండా సహకరించినట్లు అర్థమవుతుంది.

**-భద్రాద్రి నిరసన సెగలు ప్రగతిభవన్‌ను తాకినట్లేనా ...?**

రాష్ట్ర విభజన నుండి జిల్లాల విభజన వరకు అణువణువునా మోసపోతూ, క్షీణిస్తూ చివరకు ఒక మేజర్ గ్రామపంచాయతీగా మిగిలిన భద్రాచలంపై మరింత కక్ష్యకట్టినట్లుగా జీవో నెంబర్ 45 ద్వారా భద్రాచలం ఉనికికే ప్రశ్నార్థకరంగా మూడు ముక్కలు చేయడంపై ఇక్కడ నివసించే ప్రజల నుండి రాజకీయ పార్టీల వరకు ఒక్కసారిగా నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. గతంలో భద్రాచలం సమస్యలపై ఇక్కడి మేధావ వర్గం, రాజకీయవర్గాలు, వాణిజ్యవర్గాలు ప్రగతిభవన్‌కు తాకే విధంగా అనేక మార్గాలలో తెలియజేశారు. కానీ భద్రాద్రిని ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి హామీలైతే అద్భుతంగా ఇవ్వడం జరిగింది. అట్టి హామీలు ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంపై ప్రజలలో అనేక అపోహలు చోటుచేసుకున్నాయి.ఈ అపోహలకు ఆద్యంపోస్తూ ఉన్న భద్రాద్రిని మూడు ముక్కలుగా విభజించడంపై ప్రజలల్లో ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేకతను కూడకట్టుకున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు భద్రాచలాన్ని ఆదుకోవాలని, తక్షణమే జీవో నెంబర్ 45ను రద్దు చేయాలని భద్రాద్రివాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**-బంద్ విజయవంతంతో కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన వివిద పార్టీల నాయకులు**

అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో కార్యకర్తలు, నాయకులు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయడంతో అఖిలపక్షంలోని వివిధ రాజకీయ పార్టీలు వారి కార్యకర్తలకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలకు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భద్రాద్రి సమస్యలపై ఇదే స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలెనే పనిచేయాలని, భద్రాద్రి అభివృద్ధే మన ధ్యేయమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సీపీఐ, సీపీయం నాయకులు తెలియజేశారు.

**-భద్రాద్రి అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో పోరాటం చేయాలని అఖిలపక్షం నిర్ణయం**

మన భద్రాద్రి ... మనం కాపాడుకుందాం అనే ధ్యేయంతో పార్టీలకు అతీతంగా అఖిలపక్షంగా ఏర్పడి ఒక తాటిపైకి వచ్చి ముందు ముందు పోరాటాలు కొనసాగిద్దామని అఖిలపక్షం తెలియజేసింది. గతంలో జరిగిన అన్యాయాలను భవిష్యత్తులో పునరావృతం కాకుండా భద్రాద్రి అభివృద్ధి కొరకు అవసరమైతే ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని ఆ కమిటీ ద్వారా భద్రాద్రి నుండి ప్రగతిభవన్ టూ ఢిల్లీ వరకు పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. భద్రాద్రి అభివృద్ధి కొరకు సరిహద్దుల్లో ఉన్న ఐదు గ్రామపంచాయతీలను సాధించుకోవడం, మున్సిపాలిటీగా రూపాంతరం చెందడం కుదరని సమక్షంలో భద్రాద్రి ఏకైక పంచాయతీగా కొనసాగేవిధంగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.







# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

(మొదటి పేజీ తరువాయి..)

అన్యాయం జరిగినపుడు ప్రశ్నించడమే కమ్యూనిస్టు సిద్ధాతమని అన్నారు. ఎర్రజెండా ప్రపంచ వ్యాప్తంగా భూమి ఉన్నంత వరకు ఉంటుందని తెలిపారు. వ్యవసాయం చేసే రైతుకు ఒక సంవత్సరం కలిసి రానంత మాత్రానా సాగు మానుకోలేదని, అలాగే సీపీఎంకి తాత్కాలికంగా ఒడిదుడుకులు వచ్చినా భవిష్యత్‌లో ప్రజలకు దిక్సూచి, ప్రత్యామ్నాయం ఎర్రజెండానే అని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఆదర్శవంతమైన ప్రజా పాలన జరుగుతోందన్నారు. ధాన్యానికి అత్యంత మద్దతు రేటు ఇస్తుంది కేరళ ప్రభుత్వమే అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, కరోనాను కట్టడి చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో కేరళ ప్రభుత్వం అగ్రభాగాన నిలిచిందని గుర్తుచేశారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి ఈ నెల 29న ఖమ్మంలో జరుగనున్న వ్యకాస బహిరంగ సభకు పది వేల మందికి తగ్గకుండా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కేరళ సీఎం పినరయి విజయన్ ఈ మహాసభలో పాల్గొంటారని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తమ్మినేని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మామిళ్ల సంజీవరెడ్డి, వి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సిద్దినేని కోటయ్య, పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు పొన్నెకంటి సంగయ్య, తోట పెద్ద వెంకటరెడ్డి, పెరుమళ్లపల్లి మోహన్‌రావు, పెంట్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సుందరంగా మారనున్న నర్సంపేట ముఖచిత్రం

నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నర్సంపేట పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పట్టణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరి అయినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మొదటి దఫా నిధుల విడుతలో భాగంగా రూపాయలు 15 కోట్లు విడుదల కాగా కమ్యూనిటీ భవనాలు, అంతర్గత రోడ్ల నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాదన్నపేట నుంచి రెడ్డి ఫంక్షన్‌హాల్ వరకు పల్లె పల్లెజ్ డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 4.00 కోట్లు, ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్ వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 2.00 కోట్లు, నర్సంపేట గ్రేన్ మార్కెట్ నుంచి ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్ వరకు డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 1.80 కోట్లు అదేవిధంగా ఆడిటోరియం బ్యాలెన్స్ పనుల నిర్మాణం కొరకు రూపాయలు రూపాయలు 1.50 కోట్లు, కుమ్మరికుంట పార్కు అభివృద్ధి పనుల కోసం 1.50 కోట్లు వరంగల్ రోడ్డు జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ రోడ్డు వరకు ఇరు వైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 1.30 కోట్లు జయలక్ష్మి సెంటర్ నుంచి పాఖాల రోడ్డు వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 90లక్షలు, ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ నుంచి నెక్కొండ రోడ్డు కెనాల్ వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 70లక్షలు, పాఖాల రోడ్డు నుంచి మహబూబాబాద్ బైపాస్ రోడ్డు వరకు బీటీ నిర్మాణం కోసం రూపాయలు 60లక్షలు, మున్సిపాలిటికి కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం కొరకు రూ.70లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా పట్టణాభివృద్ధితో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

రేగొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఫంక్షన్ హాల్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..నూతన కళ్యాణ మండపంలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. రూపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు దాతల నిధుల సమకూర్చిన సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సైడ్ కాలువకు నిధులు కోరగా తక్షణమే 10లక్షల నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మమత-శ్రీనివాస్, బండారి కవిత-దేవేందర్, ఆలయ అభివృద్ధి ప్రదాత చాడ మల్లారెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, బండారి రవి తదితరులు పాల్గొన్నారు.



## కేశవాపురంలో జటిలంగా

# ఇండ్ల స్థలాల సమస్య

-ఖాళీగా ఉన్న స్థలాన్ని క్రీడామైదానానికి కేటాయిస్తూ పంచాయతీ తీర్మానం-గ్రామంలో ఉద్రిక్తత





*తల్లాడ,ప్రభాతవార్త, డిసెంబర్ 19*

మండల పరిధిలోని కేశవాపురంలో తమకు చెందిన ఇండ్ల స్తలాన్ని క్రీడామైదానంకు కేటాయించాలని అధికారులు వత్తిడి చేస్తుండటంతో సమస్య జటిలంగా మారగా అధికారులు డబుల్ బెడ్‌రూంలు ఇచ్చాక గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని క్రీడామైదానంకు కేటాయిస్తే అబ్యంతరం ఎందుకు చెప్తున్నారని లబ్ధిదారులపై అటు పోలీసులు, ఇటు రెవిన్యూ పంచాయతీ పాలకవర్గం ఆగ్రహంతో ఉండటంతో వారికి ఎర్రజెండా పార్టీలు అండగా నిలవగా మంగళవారం ఉదయం స్తలాలను జెసిబితో తొలగింపు కార్యక్రమంకు శ్రీకారం చుట్టడంతో పరిస్తితి ఉద్రిక్తతగా మారవచ్చని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. వివరాల్లోకి వెళితే రెండేళ్ల క్రితం కేశవాపురంలో 20 డబుల్ బెడ్‌రూమ్‌లు మంజూరి అయ్యాయి. అయితే అదికారులు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు సీ ్వకరించి అర్హులైన వారిని ఎంపిక చేయగా 18 మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించగా మరో రెండు మిగిలి ఉన్నాయి. వాటి పరిస్తితి చూస్తే బారీ వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం కావడంతో పాటు పంటగా కూడా పండించుకోవచ్చనేది లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అవి నేటి వరకు ప్రారంభించకపోయినా లబ్ధిదారులు గత్యంతరం లేని స్తితిలో డబుల్ బెడ్‌రూంలలోనే పాములు, తేళ్ల మధ్య దుర్భర జీవనం గడుపుతున్నారు. ఇదిలా ఉంటే డబుల్ బెడ్‌రూంలు మంజూరైన 4గురు లబ్ధిదారులకు గతంలో ప్రభుత్వ స్తలంలోనే ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రస్తుతం వారు డబుల్ బెడ్ రూంలలో గతంలో ఉన్న ఇళ్లలో నివాసం ఉంటుండగా ప్రభుత్వం ప్రతి పంచాయతీకి పిల్లల పాఠశాల విద్యార్థుల కోసం క్రీడామైదానాలకు ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా మైదానం కోసం



పంచాయతీ పాలకవర్గం ఈ నలుగురు లబ్ధిదారులు నివాసం ఉన్న ఇళ్లను తీర్మానించి రెవిన్యూ అదికారులకు ప్రతిపాదనలు పంపారు. దీంతో లబ్ధిదారులు గ్రామంలో 5 ఎకరాల స్మశాన స్తలంలో 3 ఎకరాలు ఆక్రమించుకుని పంటలు సాగుచేస్తుండగా తాము నివాసం ఉన్న స్తలానికి సమీపంలో దాదాపు ఎకరం భూమి బీడుగా మారిందని, ఆ రెండు ప్రదేశాలను వదిలేసి తాము ఉంటున్న స్థలాన్ని ఎందుకు టార్గెట్ చేసి బెదిరింపులకు ఎందుకు పాల్పడుతున్నారని గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురైనా పట్టించుకోకుండా తాము నివాసం ఉండే స్థలంలోనే కన్నేయ్యడంలో అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎకరాలు ఆక్రమించుకుని సాగుచేసుకుంటున్న భూములను వదిలేని కుంటల్లో ప్రభుత్వానికి వివిధ రూపాల్లో శిస్తులు చెల్లిస్తున్న తమపైనే ఎందకు కక్ష కడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఖాళీగా ఉన్న స్తలాలను ప్రబుత్వ కార్యక్రమాలకు వినియోగించుకుని అవి సరిపడకపోతే తమకు ఎలాగూ డబుల్ బెడ్ రూంలు వస్తాయిని మొన్నటివరకు నివాసం ఉన్న గృహాలను తామే ప్రభుత్వానికి స్వాదీనం చేస్తామని అదికారులు ఏక పక్షంగా పేదలపై ప్రతాపం చూపితే చర్యలు తప్పవని సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు, ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటి సభ్యులు ఏపూరి వెంకటేశవరరావు, సిపిఎం.ఎల్. ప్రజాపంథా మండల కార్యదర్శి షేక్ లాల్‌మియా, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం తాహశీల్దార్‌కు వారు వినతిపత్రం సమర్పించగా తామే స్వయంగా వెళ్లి గ్రామంలోని సమస్యను విచారించి చర్యలు చేపడతామని చెప్పారు.

## సామాజిక న్యాయం విస్మరిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 19*

సామాజక న్యాయమా రాజకీయ పతనమా పాలకపక్షాలు తేల్చుకోవాలని ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని బిజెపి సామాజిక న్యాయాన్ని విస్మరిస్తే బారీ మూల్యం తప్పదని అన్నారు. సోమవారం తల్లాడలో నిర్వహించిన ఒక్క రోజు దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బిజెపి అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని ఎనిమిదన్నర సంవత్స రాలు కావస్తున్నప్పటికీ వర్గీకరణ విషయాన్ని తెల్చడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కలలు గంటున్న బిజెపి వర్గీకరణ చేయకుండా ఆ కలను నిజం చేసుకోలేదన్నార.ు వర్గీకరణకు జరుగుతున్న ఉద్యమంలో బాగంగా ఈనెల 20న నియోజకవర ్గంలో, 21,22న కలెక్టరేట వద్ద దీక్షలు, 23న కలక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ దీక్షలో ఎంఎస్‌పి నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు మాదిగ, కోట బలరాం మాదిగ, ఇస్నేపల్లి అశోక్ మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు కొండ ముదిరాజ్, వెంకటరత్నం, ఎక్కిరాల మోహన్, షేక నాగుల్ మీరా, కృష్ణ అశోక్, సునీల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు వీరంగం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

పెండ్లి నిర్వాహకులు భారాత్ తీస్తున్న సందర్భంలో అధికార పార్టీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు మద్యం మత్తులో కారు వీరంగం సృష్టించి జనాలపైకి దూసుకెళ్లడంతో ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని అల్కాపురి కాలనీలో చోటచేసుకుంది. వివరాల్లోకి వెళితే అలకాపురి కానీలో అదే కాలనీకి చెందిన వధూవరులను భారాత్ నిర్వహిస్తుండగా అదే కాలనీలో నివాసముంటున్న తిప్పర్తి మండలం రామలింగాలగూడెం ముత్తినేని అనూష భర్త టిఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు పెళ్లి నిర్వాహకులపైకి తన కారును దూకించడంతో కారు కింద పడి 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మద్యం మత్తులో ఉన్న నాగేశ్వరరావు కారులో బీర్లు, మద్యం బాటిళ్లు, తాగిన గ్లాసులు కూడా ఉన్నాయి. భాదితులను లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు.

## నేరాలు-దారుణాలు

### బంక్‌లో పెట్రోల్ డీజిల్ కొరతను పరిష్కరించాలి



*గుండాల, డిసెంబరు 19 ప్రభాతవార్త :*

మండలంలో జిసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో ఈ మధ్య కాలంలో పెట్రోల్, డీజిల్ సక్రమంగా ఉండక పోవడంతో రైతులు, వాహనదారులు ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని తుడుందెబ్బ మండల అధ్యక్షులు గోవింద నర్సింహారావు అన్నారు. సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీసీజన్ ప్రారంభం కావడంతో రైతులు ట్రాక్టర్లతో దుక్కులు దున్నేందుకు డీజిల్ కొరకు బంక్ వద్దకు వెళితే డీజిల్ ఉండక పోవడంతో రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని, వాహనదారులకు సైతం పెట్రోల్, డీజిల్ సక్రమంగా ఉండకపోవడంతో మండలంలో మరొక బంక్ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణమే సంబంధిత అధికార్లు స్పందించి పెట్రోల్, డీజిల్ కొరత లేఉండా సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనియెడల గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్‌ఏ రేగా కాంతారావుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో పూనెం శ్రీను, వజ్జ ఎర్రయ్య, మోకాళ్ళ కన్నయ్య, చింత వెంకటేశ్వర్లు, కుంజ సత్యం, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



*గుండాల, డిసెంబరు 19 ప్రభాతవార్త :*

మండలంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం మానాల భద్రయ్య, శాంతమ్మల జ్ఞాపకార్ధంవారి కుమారుడు మానాల వెంకటేశ్వర్లు, ప్రమీళారాణి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన రహదార్లగుండా అయ్యప్పస్వాములు నగరసంకీర్తన అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ఇల్లందు హరిహరక్షేత్రం ప్రధాన అర్చకులు మాధవన్ నంభూద్రి గురుస్వామిచే కేరళ సాంప్రదాయలతో ప్రతేక పూజా కార్యక్రమాలు అయ్యప్పస్వామికి కన్నుల పండగగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి అభిషేకంతోపాటు పదునెట్టాంబడి, దీపారాధన నిర్వహించారు. భాస్కర్ గురుస్వామిచే భజనపాటలను ఆలపించారు. మండలంలో పలు గ్రామాల నుండి పడిపూజకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అయ్యప్పస్వామి పాటలతో మండల కేంద్రం నలువీధులు మారుమ్రోగాయి. పడిపూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, వీరన్న, ప్రభాకర్, సతీష్, ప్రణీత్, నర్సింహారావు, స్వాములు మానాల శ్రావన్, వై రవి, వై సురేశ్, జి నాగరాజు, టి సురేశ్, మానాల ఉపేందర్, గోపాల్, యాకరాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

### నమ్మినబంటు రమేష్ మృతి బాధాకరం

*అశ్వాపురం,డిసెంబర్19,ప్రభాతవార్త.*



నమ్మినబంటుగా పేరొందిన గుర్రం రమేష్ మృతి బాధాకరమని శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ అధినేత దోపసాటి వెంకటేశ్వరరావు అన్నారు. గత 15యేండ్లుగా తమ సంస్థలో డ్రైవరుగా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ ఆదివారం రాత్రి బీజీ కొత్తూరు స్టేజీ సమీపంలో ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో మృతిచెందడం బాధాకరమన్నారు. సోమవారం దోసపాటి కుటుంబసభ్యులంతా మృతుడి భౌతిక కాయాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరచి, అంత్యక్రియల ఏర్పాట్లను జరిపించారు.




## సురేష్‌రెడ్డిని సన్మానించిన శ్రామిక శక్తి ఎంప్లాయిస్ యూనియన్

సారపాక, ప్రభాతవార్త :



అమెరికా ఉపాధ్యక్షుడు కమలాహరీష్ ఆహ్వానం మేరకు వైట్‌హౌస్‌కు శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్‌రెడ్డి వెళ్ళి ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న సహాయ - సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. సేవా కార్యక్రమాలు గురించి తెలుసుకున్న కమలాహరీష్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్‌రెడ్డిని అభినందించారు. కాగా ఇటీవల అమెరికా నుండి పాల్వంచ వచ్చిన సురేష్‌రెడ్డిని ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పూదోట అంతయ్య, మార్ని రామారావు, పోటు నరసింహారావు, రామిరెడ్డి, బాల్‌రెడ్డి, దయాకర్, వెంకటనారాయణ, భాస్కర్‌రెడ్డి కొండారెడ్డి, రఘుపతిరెడ్డి, జానకిరెడ్డి, భాస్కరానందగురుజీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడిగా దుర్గాల వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

వైఎస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వై.ఎస్.షర్మిల ఆదేశాల మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సోయం వీరభద్రం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లును ఆ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. పార్టీ బలోపతానికి కృషి చేస్తానని, నేటి నుండి పార్టీ ఆదేశాల ప్రకారం ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.

## చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి జైలు శిక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి సోమవారం చెక్కు కేసులో ఒక వ్యక్తికి ఆరునెలలు జైలు శిక్ష, రూ.2,30,000 జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే గుంటుపల్లి జగదీష్ అనే వ్యక్తి దగ్గర జామాయిల్ నర్సరీను జిలుగు మిల్లుకు చెందిన మండ్రా చంద్రశేఖర్ అనే వ్యక్తి కొనుగోలు చేసి చెక్కులు ఇచ్చాడు. ఆ చెక్కులు బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయినవి, గుంటుపల్లి జగదీష్ పిటిషనర్ న్యాయవాది ముత్యాల రామచంద్రయ్య ద్వారా కోర్టులో కేసు వేశాడు. సదరు కోర్టులో వాదపవాదములు వినిపించిన అనంతరం ముద్దాయి మండ్రా చంద్రశేఖర్‌బాబుకి సదరు కోర్టు ద్వారా ఆరునెలలు జైలు శిక్ష, రూ.2,30,000 నష్టపరిహారం విధించారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో బోధన సిబ్బందికై ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో 2022 -23 విద్యా సంవత్సరమునకు గాను తాత్కాలిక ప్రతిపాదికన పనిచేయుటకు బోధన సిబ్బంది (గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకై అర్హులైన అభ్యర్థుల నుండి ధఱఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, ఖమ్మం రీజియన్ భద్రాచలం మరియు ప్రాంతీయ సమన్వయాధికారి, ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన ఇసబ్బంది నియామకం పొందే అభ్యర్థులు పీజీ నందు 55 శాతంతో పాటు నెట్/సెట్/పీ.హెచ్.డీలలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని, అట్టి అర్హతలు గల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలుగు -01,ఇంగ్లీష్ 01,ఫిజిక్స్ -02, కెమిస్ట్రీ -01, జువాలజీ -01, కంప్యూటర్ సైన్స్ 01లకు గాను మొత్తం 7 ఖాళీలు ఉన్నాయని తెలియజేశారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను నకలు విద్యార్హతల ధృవ పత్రాలతో జతపరిచి నేరుగా 20.12.2022న ఉదయం 10 గంటల నుండి 23.12.2022 సాయంత్రం 5 గంటల వరకు గిరిన సంక్షేమ గురుకుల బాలురు డిగ్రీ కళాశాల మణుగూరు అనగా భద్రాచలం నందు కార్యాలయ పనిదినాలలో మాత్రమే సమర్పించగలరని, ధరఖాస్తు ఫారం ఖరీదు రూ.100లుగా వివరించారు. అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడునని అన్నారు. వివరాలను 9441897606 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# మార్చిలో భద్రాచలంలో టిఏజీఎస్ రాష్ట్ర 4వ మహాసభలు

**-టిఎజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టిఎజీఎస్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మార్చి 2023లో భద్రాచలంలో జరగనున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మీడియం బాబురావు పిలుపునిచ్చారు. టిఏజిఎస్ జిల్లా కమిటీ సమావేశం సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వజ్జా సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసుల బ్రతులకు ఆగమ్య గోచరంగా తయారయ్యాయని ఆదివాసీల అస్తిత్వం కనుమరుగయ్యే ప్రమాద నెలకొని ఉందని అన్నారు. ప్రధానంగా పోడు సమస్య జరిగా తయారై ఆదివాసీల మీద నిర్భంధాలు పెరిగిపోయాయని, వలస ఆదివాసీలను అసలు ఆదివాసీలాగానే గుర్తించే పరిస్థితి లేదని, వారిని బలవంతంగా రాష్ట్రం నుండి బయటికి పంపించే చర్యలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అడవి సంరక్షణ నియమాల పేరుతో అడవిలోకి, ఆదివాసీ జీవితాల్లోకి కార్పొరేట్ కంపెనీలను తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఏ నియమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో చట్టం చేసే విధంగా బిజెపి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆదివాసీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వలస ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ కార్యచరణ నిర్వహించడం కోసం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు దోహదప డతాయని, ఆ మహాసభలు ఆదివాసీ ఉద్యమాల కేంద్రంగా ఉన్న భద్రాచలంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టిఎజిఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్జా సురేష్, సరియం కోటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కారం పుల్లయ్య, సున్నం గంగా, సోయం జోగారావు, మడివి రమేష్, గౌరీ నాగేశ్వరరావు, దుబ్బా గోవర్ధన్, సడియం ప్రసాద్, నానారావు, కొడెంబోస్, కుంజ రమేష్, కీసర ఆదినారాయణ, ఈసం రాంబాబు తదితరులువ పాల్గొన్నారు.

## నిత్యపోరాట నాయుకురాలు సునీల గోపాలన్ -ఐద్వా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఐద్వా ఆలిండియా నాయకురాలు సునీల గోపాలన్ మహిళా సమస్య పట్ల నిత్యం పోరాడే నాయకురాలు అని జిల్లా ఐద్వా అధ్యక్షురాలు సరియం రాజమ్మ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో సోమవారం సుశీలగోపాలన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుశీలగోపాలన్ అలుపెరుగని పోరాట యోధురాలని, నిత్య పోరాటశీలి, ప్రముఖ కమ్యూనిస్టు నేత ఏ.కే.గోపాలన్ భార్యగా అనేక ఉద్యమాలలో పాల్గొని మహిళా హక్కుల సాధనకై పోరాటాలు చేశారని సరియం రాజమ్మ అన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళా హక్కుల సాధనకై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు రాజేశ్వరి, మద్ది దుర్గ, డింగి వెంకటలక్ష్మి, రమణ, నాగలక్ష్మి, సత్యవతి, రాంబాయి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి గొప్ప సంపదన విద్య -చీన్యా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు తల్లిదండ్రుల సమావేశంను ప్రిన్సిపల్ చీన్యా అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ .. విద్యార్థుల సర్వేతో ముఖాభివృద్ధి జరగాలని, వారి యొక్క వ్యక్తిత్వ వికాసం, సత్రప్రవర్తన, పోటీతత్వం ఏర్పడాలని, నిరంతరం విద్యాభ్యాసం చేయాలని ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కొవడానికి ప్రతి ఒక్కరుకు విద్యాసరైన మార్గమని తెలిపారు. ప్రతి విద్యార్ధి ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే పేదవారి గొప్ప సంపద అయిన విద్య సరైన సంపద అని, తల్లిదండ్రులు, గురువుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి ఉండాలని, చెడు అలవాటుకు దూరంగా ఉండాలని పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున, నిరంతరం అభ్యాసనం చేయాలని ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు కొరకు అర్హులు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.నాగేశ్వరరావు, ఏజీఎంవో డి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ పీవో జీ.శ్రీనివాస్, ఎన్.ఎస్ కుమార్, సుమన్‌కుమార్, ముకుందం, నరేష్, జరీనా, భాను, శివప్రసాద్, డీ.శ్రీను, రేష్మా, నాన్‌టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# టీఏపీఆర్‌పీఏ డివిజన్ 6వ మహాసభను జయప్రదం చేయండి




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ 6వ మహాసభ భద్రాచలంలోని రామాలయం దగ్గరలో ఉన్న జీయర్‌మఠంలో 21.12.2022న అనగా బుధవారం ఉదయం 10గంటలు నుండి బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభం కానుంది. ఈ మహాసభకు స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు పీ.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి మచ్చా రంగయ్య, కొత్తగూడెం ఇజల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారని తెలియజేశారు. అదేవిధంగా రాబోయే కాలంలో చేపట్టబోయే కార్యక్రమాలను, అనేక తీర్మాణాలను చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని, అనంతరం డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలియజేశారు. కావున అత్యఇక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొని సభను విజయంతం చేయాలని డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, కార్యదర్శి కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్, వై.మంగయ్య, డి.కృష్ణమూర్తి, సుబ్బయ్యచౌదరి, సుబ్బారావు, జిల్లా నాయకులు ఎం.వీ.ఎస్.ఎస్.నారాయణ, పంపన సత్యనారాయణ, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, సుధాకర్‌రెడ్డి, వీ.బదరీనాథ్ తదితరులు కోరారు.

## మిర్చి రైతులను ఆదుకోవాలి : పోతినేని

<u>ప్రభాతవార్త, బోనకల్</u>

వేల కొద్ది పెట్టుబడులు పెట్టినా వివిధ రోగాల మూలంగా పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో ఆయన మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిర్చి తోటలకు తెల్లదోమ, నల్లదోమ, నల్లి వంటి వైరస్‌ల వల్ల పంటలు తీవ్రంగాదెబ్బతిన్నాయని తెలిపారు. మరిఇ్చ పంట వేసిన రైతులకు సర్వే చేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్ట పరిహారం అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ,



ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని నాగేశ్వరరావు, గార్లపాడు మాజీ సర్పంచ్ తాత గోపయ్య, కిలారు సురేష్, గుడిపూడి నాగేశ్వరరావు, గుగులోత్ పంతు తదితరులు పాల్గొన్నారు.




# 21న ఖమ్మంలో బహిరంగ సభకు తరలిరండి

<u>*మధిర, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*</u>

ఈ నెల 21న ఖమ్మంలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా స్దయి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు సోమవారం మధిర పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మక బలోపేతం దిశగా రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. అనంతరం సాయంత్రం 6గంటలకు మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకని మండలం పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణలో చంద్రబబు పాల్గొననున్నారు. ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత స్ధాయిలో ప్రచారన్ని చేపడుతున్న నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో పార్టీ అభిమానులను భారీ ఎత్తున్న తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాథం నేతృత్వంలో ప్రచారాలను ముమ్మరం చేసింది. సోమవారం ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమం రాయపట్నం



సెంటర్ నుండి డా॥ వాసిరెడ్డి ప్రారంభించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకురాలు సాయి తులసి, చేకూరి శేఖర్‌బాబు, మైనీడి జగన్ పట్టణ అద్యక్ష కార్యదర్శులు మల్లాది హన్మంతరావు, చెరుకూరి కృష్ణారావు, కౌన్సిలర్లు వంకాయలపాటి నాగేశ్వరరావు, వీరమాచినేని నాగసులోచన పగిడిపల్లి విజయమ్మ, కాశిరావు, నాయకులు గడ్డం మల్లేశ్వరరావుతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెదేపా కి పూర్వ వైభవం రాబోతుంది



<u>*చింతకాని, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*</u>

రాష్ట్రంలో తెదేపాకి పూర్వ వైభవం రాబోతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల మహిళా నేత మద్దిన్ని సయి తులసి పేర్కొన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిపూర్ణమైన అభివృద్ధి చేయడం జరిగిందని, రాష్ట్రంలో తెదేపా అభివృద్ధికి పసుపు శ్రేణులు కథం తొక్కలని జిల్లాలో తిరుగులేని పార్టీ గా బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెల 21వ తేదీన సాయంత్రం ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకి గ్రామ గ్రామన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నున్న తాజుద్దీన్,, నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఎటుకూరి రవి, మల్లెల వెంకటేశ్వరరావు, పెంట్యాల రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, గోపాలరావు, నర్సింరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 29న ఖమ్మంలో జరిగే కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

<u>*బోనకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*</u>

ఈ నెల 29న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభల విజయవంతం చేయాలని బోనకల్ వీర తెలంగాణ సాయుధ పోరాట భవనంలో చిట్టిమోదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖమ్మం పట్టణంలో నిర్వమిస్తున్న భారీ బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ పాల్గొంటున్నారని చేయాలని గోడపత్రిక (పోస్టర్)ను ఆవిష్కరించి ఇంటింటికి కరపత్రం ఇసూనత ప్రచారం తెలియజేయాలని, అదే విధంగా భూమి, కూలీ,ఉపాధి హామీ, సామాజిక సమసల్యపై సంక్షేమ పథకాల అమలుకై అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్న పరిస్దితి ఉన్నదని తెలిపారు. స్వాతంత్ర్య వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా నేటికి నూటికి 50శాతం పైగా పేదవారికి సెంటు భూమి లేని పరిస్దితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు మాత్రము కార్పొరేట్ శక్లుకు పెదనద ఎత్తున వేలాది ఎకరాల భూములను కట్టబెడుతున్నారని, పేదోడికి



ఉండడానికి ఇంటి స్దలం 100గజాలు కూడా లేదని కార్పొరేట్ శక్తులు మాత్రం వేలాది ఎకరాల భూములను వెంచర్లు చేసి ఆ భూములను పడవ పెడుతూ కృత్రిమ నిత్యావసర వస్తువులను కొరతను సృష్టిస్తున్నారని ప్రభాకర్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ రియల్ వెస్టేట్ వెంచర్ల పేరుతో పడవ పెట్టకుండా పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ప్రభుత్వ రంగ సంస్ధలన్నీ ప్రైవేట్‌పరం చేస్తూ, పేదలకు ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కూడ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆవేదన వెల్లిబుచ్చారు. పెదలు, వ్యవసాయ కూలీలు నేటికి ఆకలి, దరిద్రం, నిరుద్యోగం రోజు వెంటాడుతుందని, తిండి, బట్ట, ఇల్లు సాగు భూమి కోసం కనీస వేతనం, ఉపాధి, విద్యా, వైద్యం లాంటి కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని వీటిని అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్దలం ఉన్న వారికి నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఇవ్వాలని, రేషన్ దుకాణాల ద్వారా 16రకాల నిత్యావసర సరుకులు అందించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వంట గ్యాస్ సంవత్సరానికి 7సిలిండర్ ప్రిగా అందించాలని కూలీలు కోసం కూలీబందు కూలి భీమ వంటి చట్టాలు తెచ్చి అందజేయాలని ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి ఉపాధజ కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండ పాటి నాగేశ్వరరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మాజీ జడ్పీటీసీ ఎంపిపి కొమ్ము శ్రీనివాసరావు, ఎంపీటీసీ కర్లకుంట దేవామని, కందిమల్ల రాధ, జొన్నలగడ్డ సునీత, సర్పంచులు కేతినేని ఇందు, నోముల వెంకటనర్సమ్మ, ఆళ్ళ పుల్లమ్మ, కెవిపిఎస్ నాయకులు ఏసుపోగు బాబు, వివిద గ్రామాల శాఖ కార్యదర్శి వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం ర్ట్రాష మహాసభలకు రండి



<u>*చింతకాని, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*</u>

ఖమ్మంలో ఈ నెల 29,30,31వ తేదీల్లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. సోమవారం నాగులవంచ గ్రామంలో మాట్లాడు తూ మతతత్వం బీజేపీని ప్రజలు తరిమికొట్టాలన్నారు. . మోడీ అధకారంలోని వచ్చిన 8సంవత్సరాల కాలంలో హద్దు పద్దు లేకుండా నిత్యావసర సరుకులు ధరలు పెంచడం జీఎస్టీ ద్వారా డీజీల్, పెట్రోల్, గ్యాస్ పెంచి సామాన్య ప్రజలను మరీంత ఇబ్బందులకు గురి చేశారన్నారు. భారత్ మాతాకి జై... అంటూ భారత సంపదను అమ్మడం, మోడిన్ ఇండియా అంటూ సెల్ ఆన్ ఇండియా గా మార్చాలన్నారు. 29న జరిగే బహిరంగ సభకు చి మండలం నుంచి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం రవి, పొన్నం వెంకటేశ్వరరావు, మడిపల్లి గోపాలరావు, వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకట నర్సయ్య, మునుకుంట్ల సుబ్బారావు, ఏరాదేశి గోపాలరావు, పంగ గోపయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయండి

<u>*చింతకాని ప్రభాతవార్త :*</u>

ప్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ప్రెండ్స్ యూత్‌సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లచ్చగూడెం గ్రామంలో 25వ తేది నుండి చింతకాని, కొణిజర్ల, మధిర, ముదిగొండ, వైరా, బోనకల్ ఆరు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతి 15,116, రెండవ బహుమతి 10,116, మూడవ బహుమతి 7,116 రూపాయలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎంట్రీ ఫీజు 600 రూపాయలుగా నిర్ణయిం చినట్టు యూత్ సభ్యులు తెలిపారు. ఎస్ఐ పొదిలి వెంకన్న క్రీడలు ప్రారంభిం చనున్నట్టు తెలిపారు.సర్పంచ్ గురిజాల ఝన్సీ, గురిజాల హన్మంతురావు, మాజీ కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మాజీ సర్పంచ్ గొడుగు రమేష్ పాల్గొనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9550870768, 6303609839నంబర్లను సంప్రదించగలరని కోరారు.

# ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

<u>*తిరుమలాయపాలెం,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*</u>

మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామానికి చెందిన భార్యభర్తలు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో త్రీవ గాయాలైన సంఘటన మండల పరిధిలోని మేడిపల్లి సమీపంలో చోటుచేసుకుంది. సుబ్లేడు గ్రామానికి చెందిన దర్మపురి నవ్య (24) ఆమె భర్తతో కలిసి ఖమ్మం వెళ్ళి వస్తుండగా మేడిదపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా నవ్యకు త్రీవ గాయాలు కాగా వెంటనే అటుగా వెలుతున్న ప్రయాణీకులు 108



వాహనానికి సమాచారం అందించగా వరిని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నవ్య కాలుకి బలమైన గాయం అయినట్లు తెలిపారు. 108 తరలించిన సిబ్బంది ఈఎంటి కృష్ణ, పైలట్ సత్రు ఉన్నారు.




# బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా పొన్నెకంటి సతీష్‌కుమార్

*జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కాకర్ల గ్రామానికి చెందిన పొన్నెకంటి సతీస్‌కుమార్ (ఎంపీటీసీ) నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్ నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహజస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మరింత అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని అన్నారు. తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కానులకను అందజేసిన ఎమ్మెల్యే రాములు నాయక్

*జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ మాల్‌లో రావిచెట్టు బజార్‌లో క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరెలు అందించారు. కేక్ కట్ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మాచినేనిపేట ఎంపీటీసీ కుమారుడు వివాహ వేడుకలో పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చౌడం నరసింహారావు, నున్నా రంగారావు, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, జెడ్పీటీసీ కళావతి, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, రై0తు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యదళ్లపల్లి వీరభద్రం, సర్పంచ్‌లు గలిగే సావిత్రి, రాములు, లావుడ్యా కిషన్‌లాల్, పెండ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన సమస్యల ధరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. సమస్యను కూలంకశంగా పరిశీలన చేసి ఫిర్యాదు దారునికి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు హాజరుకాగా ఆయా మండలానికి సంబంధించిన ధరఖాస్తులు రాగా తక్షణమే ఆ మండల తహసీల్దార్లను వివరణ అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ముసేళ్లింలకు బీసీ-ఈ కుల సర్టిఫికెట్లను తిరస్కరించడం సరికాదు

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

జిల్లాలోని కరకగూడెం మండల తహసీల్దార్ మహ్మద్ వర్గానికి చెందిన ముస్లీంలకు బీసీ–ఈ సర్టిఫికెట్ల జారీ చేయకుండా ధరఖాస్తులు తిరస్కరిస్తున్నారని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా సోమవారం కలెక్టరటేలో జరిగిన ప్రజావాణిలో పాల్గొని ధరఖాస్తును అందించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టాలని స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ స్వర్ణలతను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు హుస్సేన్‌ఖాన్, సర్వర్‌లు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తాం

**- ఈ నెల 21న ఖమ్మంలో చంద్రబాబు పర్యటన**

**- చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి కనుకుంట్ల**

**- కొత్తగూడెం నుంచి 300 కార్లతో భారీ ర్యాలీ**

**- విలేఖరుల సమావేవ:లో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కాపా కృష్ణమోహన్**

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీకి గతంలో ఉన్న పూర్వ వైభవాన్ని తీరిగి తీసుకొస్తామని, ఇందుకోసం తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి కాపా కృష్ణమోహన్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అరాచకాలు చూసిన ప్రజలు విసుపోయారని, ప్రజలకు న్యాయం జరగాలంటే ఒక టీడీపీతోనే సాధ్యమని బలంగా నమ్ముతున్నారన్నారు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులకు సముచిత స్థానం దక్కడం లేదని, ఇకనుంచి టీఆర్ఎస్‌లో అసమ్మతి మొదలైందన్నారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న పట్టణంలోని బూడిదగడ్డకు చెందిన టీఆర్ఎస్ మాజీ వార్డు కౌన్సిలర్ కనుకుంట్ల కుమార్ ఈ నెల 21వ తేదీన ఖమ్మంలో జరిగే చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో ఆయన సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారని వివరించారు. అదే విధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి టీడీపీ పార్టీ తరపున కనుకుంట్ల కుమార్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారని ఆయన స్పష్టం చేశారు. కుమార్‌కు ఉన్న రాజకీయ అనుభవం, చేస్తున్న కార్యక్రమాలను పార్టీ అధినేతకు వివరించామని చెప్పారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నుంచి 300లకు పైగా కార్లు, జెండాలు పెట్టకుండా వచ్చే వారు మరో వెయ్యి కార్లలో నాయకులు, కార్యకర్తలు రానున్నారని వివరించారు. చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రచారం చేస్తున్నామని, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులను తరలించనున్నామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ టీజీకే మూర్తి, జిల్లా కార్యదర్శి వేముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రమణారావు, జిల్లా సహాయ కార్యదర్శి పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు కొండస్వామి, నాయకులు కనుకుంట్ల కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

# రజాక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్యాలయం రామవరంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని గనులు, డిపార్ట్‌మెం ట్‌లు, ఓపెన్‌కాస్టులలో ఉనర్న కార్మికులకు సంబంధించిన వివిధ రకాల సమస్యలపై, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, గోపుకుమార్, గుండా రాజలింగు, సూరిబాబు, మురాద్, జలిలన కిరణ్, గడప రాజయ్య, నిమ్మల రాజు, భీముడు, కేశవరెడ్డి, చిలక రాజయ్య, చెరపల్లి నాగరాజు, బోరింగ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఔషద తనిఖీ అధికారిగా సంపత్

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషద తనిఖీ అధికారిగా సంపత్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన యాదాద్రి భువనగిరిలో పనిచేస్తూ బదిలీపై కొత్తగూడెం వచ్చారు. ఆయన 2013వ బ్యాచ్‌కి చెందిన వారు. గతంలో ఇక్కడ పనిచేసిన బాలకృష్ణ బదిలీపై జనగాంకు వెళ్లారు.

# గణేష్ టెంపుల్‌లో ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించడమే నా లక్ష్యం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

స్థానిక ఎంజీరోడ్‌లోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవాలయంలో రూ.50 లక్షలతో సాలాహారం (ఆర్చి) నిర్మాణం, విస్తరణ పనులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. గణేష్ టెంపుల్‌లో ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, ఈవో సులోచన, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, కౌన్సిలర్లు జయంతి మసూద్, కోలాపురి ధర్మరాజు, రుక్మాందర్ బండారి, పరమేష్ యాదవ్, బండి నరసింహారావు, అంబుల వేణు, గుడి డైరెక్టర్లు వాణి, పల్లపోతు సాయి, బోగ రవి, చొప్పరి సుధాకర్, తాళ్లూరి బ్రహ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ హెచ్ఎం

*చంద్రుగొండ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



మండలంలోని గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పాల్వంచ ఏహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం బి.నందా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ప్రార్ధన సమయంలో జీపీఎస్ అన్నారంతండా, జీపీఎస్ బాలికుంట, తిప్పనపల్లితండా, సామ్యాతండా, కరిసెలబోడు తండా, జర్పులాతండా పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ నివేదికలను ఐటీడీఏ పీవో, ట్రైబల్ వెల్ఫేర్ డీడీలకు అందజేయడం జరుగుతుందన్నారు. పాపారావు, ఇస్లావత్ వీరన్న, కబీర్‌దాస్, నాగరాజు, హరిలాల్, పాల్గొన్నారు.

# ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యం

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ, సాటివారిగూడెం ఇసుక ర్యాంపులును ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కూచిపూడి జగన్, కో ఆప్షన్ మెంబర్ జక్కుల సుందర్, సర్పంచ్‌లు బాదావత్ అనూష, పూనెం సంధ్య, తాటి పద్మ, భూక్యా పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ కమిటీ హాల్ భూమిని స్వాధీనం పర్చుకున్న ఆదివాసీలు

**- కొమరంభీం భవనం నిర్మించాలని తుడుందెబ్బ డిమాండ్**

*చంద్రుగొండ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలో ఎక్కువగా ఆదివాసీ గిరిజనులు ఉన్నందున మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజనుల కోసం కమిటీ హాల్ కోసం గతంలో ప్రభుత్వం అనగా 2005న తహసీల్దార్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని సుమారు 4 కుంటలు కేటాయించింది. అప్పటి నక్ష ఆధారాలను తీసుకొని నక్ష ప్రకారం సోమవారం మండలంలోని వందకు పైగా ఆదివాసీ గిరిజనులు తుడుందెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అప్పుడు ఆదివాసీ కమిటీ హాల్‌కు కేటాయించిన భూమిని స్వాధీనపర్చుకొని ఆ భూమి శుభ్రం చేసి ఆదివాసీ జెండాలను పాతారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట డివిజన్ కన్వీనర్ కుంజా



వెంకటేష్ మాట్లాడుతూ... 2005లోనే ఆదివాసీ కమిటీ హాల్ కోసం కేటాయించిన భూమిని నక్ష ఆధారంగా నాలుగు కుంటల భూమిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అందులోనే నాలుగు కుంటల భూమిని స్వాధీనం చేసుకున్నామని, మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందమంది ఆదివాసీల గిరిజనులు ఈ స్థలంలో ప్రభుత్వం కొమరంభీం భవనం ప్రభుత్వమే నిర్మించాలని అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సా వీరభద్రం, తాటి రామారావు, సమ్మయ్య, నరసింహారావు, కాకా సీతారాములు, యశోద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బ్రష్టు పట్టిస్తున్న డీసీసీ అధ్యక్షుడు పొదెం

**- తక్షణం డీసీసీ పదవి నుంచి తొలగించాలి**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పేటేటి నరసింహారావు**

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను డీసీసీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య బ్రష్టు పట్టిస్తున్నారని, తక్షణమే డీసీసీ పదవి నుంచి తొలగించాలని, పార్టీ ప్రతిష్టను కాపాడాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పేటేటి నరసింహారావు, హరిబాబు, డాక్టర్ శంకర్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. సోమవరం మధువన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ పత్రిష్టను కాపాడాలని రాహుల్‌గాంధ్ర చెప్పినట్లు ఒక్క పదవి మాత్రమే ఉండాలని, కానీ పొదెం వీరయ్యకి ఎన్ని పదవులు ఉన్నాయి..తన ఇష్టానుసారంగా పైన ఒక నాయకుడు చెప్పినట్లు తన కనుసన్నల్లో నడుస్తున్నాడని అన్నారు. పార్టీ కోసం 30 సంవత్సరాలుగా కష్టపడి పనిచేసే నాయకులను పక్కనపెట్టి ఎవరు డబ్బులు ఇస్తే వారికి పదవులు ఇవ్వడం అసలు పూర్తిగా అవగాహన లేకుండా ఒంటెద్దు పోకడ చేయడం ఎంత వరకు సమంజసమని, షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో దళ్‌సింగ్, భీముడు నాయక్, గురజాల గోపి, గుండా నర్సింహారావు, సుధాకర్‌రెడ్డి, బద్ది కిషోర్, వేముల భారతి, సత్యవరపు తిరుమల, మైరమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.






# మండలంలో పశువులకు టీకాలు

*చంద్రుగొండ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



పశుగణాభివృద్ధి సంస్థ వైరా ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గోపాలమిత్ర కేంద్రం గానుగపాడు పరిధిలో ఉన్న మంగయ్య బంజర గ్రామంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహఙంచారు. ఈ శిబరాన్ని ఉప సర్పంచ్ ఇల్లంగి రమ్య ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి రాంప్రసాద్ గర్భకోశ వ్యాధిగ్రస్త పశువులకు చికిత్స అందించారు. దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ సాయిప్రకాష్, గోపాలమిత్రలు నరేష్, శ్రీను, రాము, వెంకటదాసు, ప్రసాద్, సురేష్, మధు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*పాల్వంచ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్యస్కూల్ విద్యార్థిని భవ్యవైష్ణవి ప్రతిభ కనపర్చింది. జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొని ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ ప్రత్యేకంగా అభినందించారు. చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, పీఈటీ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*

సింగరేణి సేవా సమితి ద్వారా బ్యూటీషియన్, మగ్గం, టైలరింగ్; ఫ్యాషన్ డిజైనింగ్ ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. కార్పోరేట్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ వృత్తివిద్యా కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తుందని, కార్మిక కుటుంబ మహిళలు, స్థానిక మహిళలు, యువతులు క్రమం తప్పకుండా శిక్షణ పొందాలని, కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో శివకుమార్, సేవా సెక్రటరీలు మునీల, షరీఫ్, సుజాత, మీనా కుమారి, రాజేశ్వరి, బింద తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి డే వేడుకల్లో స్టాల్స్ కోసం ధరఖాస్తుల ఆహ్వానం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 23న సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడకల్లో భాగంగా ఏర్పాటు చేయనున్న తినుబండార షాపుల ఏర్పాటు కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి సంస్థ దినోత్సవం సందర్భంగా పలు రకాల తినుబండారాలతోపాటు వివిధ రకరకాల స్టాల్స్ కంపెనీ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఇందు కోసం ధరఖాస్తులు ఈ నెల 22 సాయంత్రం 5 గంటల లోపు పూర్తి వివరాలతో ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంటు నందు అందజేసి తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10వేల రూపాయలు వితరణ

అశ్వాపురం,డిసెంబర్19,ప్రభాతవార్త.



ఒరుగంటి నారాయణ-నాగమణి దంపతుల ప్రథమ కుమారుడు లోకేష్ జ్ఞాపకార్థం సోమవారం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగావున్న బల్లాలను బాగు చేసేందుకు 10వేల రూపాయలు నగదును లోకేష్ తాత ఒరుగంటి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి మౌలిక వసతులు కావాలన్నా తమను సంప్రదించాలని తెలిపారు. అశ్వాపురం ఉపసర్పంచ్ చందూలాల్, ఒరుగంటి సామ్రాజ్యం, కూరపాటి శ్రీనివాసరావు, నాగేంద్ర, ఒరుగంటి బిక్షమయ్య, కుటుంబ సన్నిహితులు రాగి అరుణాచారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అన్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని, అదేవిధంగా షాదీముబారక్ పథకం కింద పేదింటి మహిళ ఆడపడుచులకు రూ. 1,00,116 అందజేస్తున్నారని, మంత్రి కేటీఆర్‌కు ముస్లిం మైనార్టీ సెల్ తరపున అన్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీముత్యాలమ్మవారి దేవాలయంలో జాతర ముహూర్తం పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర ముహూర్తపు రాటను దేవాలయ ప్రాంగణంలో శాస్త్రయుక్తంగా సోమవారం వేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను 9 రోజుల పాటు అంగరంగవైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో 22వ జాతరను 06.02.2023 నుండి 14.02.2023 వరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. జాతర నిర్వహించేందుకు జాతర పనులు ప్రారంభించుటకు సోమవారం ముహూర్తం ఖరారు చేసి ఉదయం 9.30 గంటలకు దేవాలయ ప్రాంగణంలో అనేక మంది భక్తులు ప్రత్యేక పూజల నడుమ ముహూర్తపు రాటను వేశారు. నేటి నుండి జాతర పనులు దిగ్విజయంగా జరిగేలా అమ్మవారికి దేవాలయ కమిటీ భక్తులు మొక్కుకున్నారు. జిల్లాలోనే అతిపెద్ద జాతరగా శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఆలయ కమిటీ గ్రామస్తులు, భక్తులు, నిర్వహిస్తుంటారు. 9 రోజుల పాటు అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. భక్తులు తాము మొక్కుకున్న మొక్కుబడులను ఈ జాతర సమయంలో చెల్లించుకుని అమ్మవారి దర్శనం చేసుకుంటుంటారు. జాతర జరుగు తొమ్మిది రోజులు దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు. అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ఆయన భక్తులను కోరారు.

## మైనార్టీలను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తుండడంతో తూ .. తూ.. మంత్రంగా మైనార్టీ సబ్సిడీలోన్స్ 5000 మందికి రూ.50కోట్ల నిధులతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మైనార్టీలకు ఇవ్వడం జరుగుతుందని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మైనార్టీలను రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకుగాను వాడుకుంటుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం అందువలన ఎన్నికల సంవత్సరం కాబట్టి తూ .. తూ .. మంత్రంగా 50 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటనలు ఇస్తూ వాడుకుని వదిలేస్తుందని ఆరోపించారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి 8 సంవత్సరాలు అవుతున్నప్పటికి ఇప్పటికీ అతీగతీ లేదుని, ముందు మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గానికి 1000 మంది మైనార్టీ నిరుద్యోగులకు నేరుగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకుకు సంబంధం లేకుండా వెంటనే రుణాలు మంజూరు



చేయాలని, సంవత్సరానికి రూ.5000 కోట్ల బడ్జెట్ మంజూరుచేయాలని, కనీసం రెండు వేల నిరుద్యోగులకైనా రుణాలు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మైనార్టీ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

## ఆంజనేయ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

-వినయ్‌కుమార్‌రెడ్డి ట్రస్టు సేవలు అభినందనీయం

-జెడ్పిటిసి సుభద్రదేవి

పినపాక ప్రభాతవార్త:

మండలం పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలో నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పిటిసి దాట్ల సుభద్రదేవి, వాసుబాబు పాల్గొన్నారు. అనంతరం జడ్పిటీసీ మాట్లాడుతూ.. నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



సహకారంతో రూ.5లక్షల వ్యయంతో గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అన్నారు. నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సహాయ, సేవా కార్యక్రమాలు చేపట్టారని, ట్రస్టు నిర్వాహకులు చేపట్టే ప్రతి కార్యక్రమం పదిమందికి ఉపయోగపడేలా ఉంటుందని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని జడ్పీటీసీ ఆకాంక్షించారు. వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, తాము పుట్టిన గ్రామంపై ఉన్న మమకారంతో గ్రామ ప్రజలందరికీ ఆధ్యాత్మిక భావన కలిగించే నేపథ్యంలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షుడు నాసిరెడ్డి భార్గవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, ట్రస్టు సభ్యులు నాగిరెడ్డి అప్పమ్మ, కృష్ణారెడ్డి, కవిత, వెంకటరమణ, గ్రామస్తులు లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవరెడ్డి, లక్కీ వెంకన్న, టిఆర్ఎస్ టి.కొత్తగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు తొండపు నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు రహదారి పరిశీలన

పాతర్లపాడులో ఏసీపీ రెహమాన్ పర్యటన

చింతకాని ప్రభాతవార్త :

ఈ నెల 21న టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాతర్లపాడు పర్యటన సందర్భంగా వైరా ఏసీపీ సోమవారం పాతర్లపాడులో పర్యటించారు. ఖమ్మం బహిరంగ సభ నుంచి చంద్రబాబు పాతర్లపాడు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయనున్న నేపథ్యంలో ప్రధాన మార్గాలు వందనం,



కొదుమూరు,లచ్చగూడెం, చింతకాని, రేపల్లెవాడ ప్రాంతాల్లో రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ.. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేసుకోవాలని పోలీస్ వారికి సూచించారు.ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ దగ్గర శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్, ఎస్ఐ పొదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆర్జీలు స్వీకరణ

## అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి

*ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్ధానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి ప్రజల ఆర్జీలను స్వీకరించి సత్వర చర్యకై సంబంధిత శాకల జిల్లా అదికారులకు సూచించారు. జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పలు సమస్యలపై తమ ఆర్జీలను సమర్పించారు. జిల్లా స్ధాయి అధికారులకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామంకు చెందిన టీ కవిత తన భర్త వెన్నుపూస వ్యాధితో ఏ పనిచేయలేక ఇల్లు గడవడం లేదని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, తాను బీఏ అగ్రికల్చర్ డిప్లోమా చదివి ఉన్నానని తనకు ఏదేని ఉద్యోగం ఇప్పించగలరని సమర్పించిన ధరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై జిల్లా ఉపాది కల్పనాధికారికి సూచించారు. ఖమ్మం నగరం మేకలమండ పార్కుకు చెందిన డిసంద్య తన భర్త తాను కూలీ పనిచేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని స్వంత ఇల్లు లేదని, తాము గిరిజన కులానికి చెందిన వారమని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సమర్పించిన ధరఖాసునతను 31వ డివిజన్‌కు చెందిన టీ సుశీల తాము బీదవారమని, వడ్డెర కులమునకు చెందిన వారమని వీధి వ్యాపారం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని, తమకు వికలాంగుల కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పించగలరని సమర్పించిన ధరఖాస్తును, ఖమ్మం అర్బన్ మండలం ఖానాఆపురం హవేలికి



చెందిన ఎన్ సునీత తన భరనత 2009లో యాక్సిడెంట్లఓ చనిపోయినాడని, తనకు ముగ్గురు పిల్లలని కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నామని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించగలరని సమర్పించిన ధరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై జిల్లా రెవిన్యూ అధికారికి సూచించారు. ముదిగొండ మండలం పెదమండవ గ్రామంకు చెందిన షేక్ చాంద్‌బీ తాను వితంతువుని, తనకు ఆసరా పించను మంజూరు చేయాలని సమర్పించిన ధరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. బానోతు అశ్విని ఎస్‌జీటీ తను ప్రస్తుతం ములుగు జిల్ల వాజేడు మండలం ఎంపీపీఎస్ పెద్దగోళ్ళగూడెం నందు విధులు నిర్వహిస్తున్నానని నతనకు స్పెషల్ సర్జరీ జరిందని, తాను మెడికల్ గ్రౌండ్‌పై సొంత జిల్లా అయిన ఖమ్మం జిల్లాకు బదిలీ అయినదని, తనకు సింగరేణి మండలం పరిధలో గల పాఠశాలల్లో పోస్టింగ్ ఇప్పించగలరని సమర్పించిన ధరఖాస్తును పరిశీలనకై జిల్లా విద్యాశాఖాధికారికి సూచించారు. ఖమ్మం నగరం లెనిన్ నగర్‌కు చెందిన నివాసితులు స్ధానిక లెనిన్ నగర్ ఇండ్ల మధ్యన మసీదు నిర్మానం చేస్తున్నారని, విచారణ చేసి అట్టి నిర్మాణంను ఇండ్ల మధనయలో కాకుండా వేరే ఖాళీ ప్రదేశంలో చేయించాలని సమర్పించిన ధరఖాసునతను విచారణ చేసి తగు చర్యకై జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారికి సూచించారు. బీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అభ్యర్ధులను ఎన్నుకొని వారికి టెండర్లు కేటాయించడం జరుగుతుందని వారి వద్ద నుండి బినామీ పేర్లమీద వారి వదనద నుండి వేరు వ్యక్తులు తీసుకని ఎంఆర్పీ ధరలకంటే అధికంగా విక్రయించడం జరుగుతున్నదని, అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని సమర్పించిన ధరఖాస్తును విచారణ చేసి చర్యలకై ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్‌ను అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా రెవిన్యూ అధికారి శిరీష, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.




## రాష్ట్రపతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



భారత రాష్ట్రపతి మన జిల్లాకు రావడం గర్వకారణమని, ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రపతి భద్రాచలం పర్యటన, ముక్కోటి ఏర్పాట్లు, గర్భిణీలకు న్యూట్రీ కిట్లు పంపిణీ తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనర మాట్లాడుతూ... ఈ నెల 28వ తేదీన మన దేశ ప్రథమ పౌరురాలుగా మన జిల్లాకు వస్తున్నారని, ఇది మనకు, మన జిల్లాకు తీయని గుర్తుగా మిగిలిపోతుందని, ఈ పర్యటన ఒక చారిత్రక ఘట్టమవుతుందని చెప్పారు. రాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకొని అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందని, కేటాయించిన విధుల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా అంకితభావంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# త్రివేణి పాఠశాలలో లక్ష్యసాధన ప్రేరణ తరగతులు

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

త్రివేణి పాఠశాలలో 10వ తరగతి విద్యార్ధిని విద్యార్ధులకు ప్రేరణ తరగతులు నిర్వహించినట్లు డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి సోమవరం తెలిపారు. ప్రముక మోటివేషనల్ ట్రైనర్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు 2017 తెలంగాణ బెస్ట్ యూత్ అవార్డు గ్రహిత తాటేపల్లి సుధీర్ మాట్లాడుతూ... జీవితంలో తల్లిదండ్రులు యొక్క విలువ, నేటి యువతపై సామాజిక





మాధ్యమాల ప్రభవంను అలాగే విద్యార్ధులు బాల్యం నుండే ఏ పనినైనా ఇష్టంతో కష్టపడి, సమయంను దుర్వినియోగం చేయకుండా, ఇతరులతో పోల్చుకోకుండా, నమ్మకంతో లక్ష్యం వైపుగా శ్రమిస్తే... విజయం వశం అవుతుందని తెలిపారు. మరో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కమ్ సింగర్ సురేందర్‌బాబు తన సందేశాత్మక గీతాలతో పిల్లలను అలరించారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..... ప్రతి వ్యక్తిలో సృతజనాత్మకత ఉంటుందని విజయం సాధించడానికి అవసరమైన మెలకువలు, ఒత్తిడి తగ్గించుకోవడనికి ఇలాంటి ప్రేరణ తరగతులు అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చాఈర్జ ముస్తపా, ఐఐటీ ఇన్‌చార్జీ అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్, ట్రాన్స్‌ఫోర్ట్ ఇన్‌చార్జీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసకావొద్దు: సీఐ

*సుజాతనగర్, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:*



యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చుంచుపల్లి సీఐ రమాకాంత్ అన్నారు. వేపలగడ్డలోని అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం స్టూడెంట్ అవర్నేస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత చెడుకు, మంచికి ఉన్న వ్యత్యాసం తెలుసుకొని సన్మార్గంలో నడవాలన్నారు. మందు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారరన్నారు. పోలీసు కేసులు నమోదు అయితే ఉద్యోగాలు పొందే సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మీ సమస్యల గురించి డయల్ 100కు కాల్ చేస్తే స్థానిక పోలీసులు వెంటనే స్పందిస్తారన్నారు. మహిళలపైన జరుగుతున్న అఘాయిత్యాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, కళాశాల డైరెక్టర్ నరసింహారావు, ప్రిన్సిపాల్ సీతారాం ప్రసాద్, ఏవో శ్రీకాంత్, హెచ్‌వోడీ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు శిరీషయ్య, చంద్రకాంత్‌లు పాల్గొన్నారు.

# ముదిరాజ్, మహాసభ జిల్లా అధ్యక్షులుగా రావుల హన్మంతరావు ఎన్నిక

*ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా రావుల హన్మంతరావు ఏకగ్రీవ ఎన్నికైయ్యారు. సోమవారం ఖమ్మం గనరం సామాన్య నగర్‌లో జరిగిన జిల్లా ముదిరాజ్ నాయకుల తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు డా॥ బండ ప్రకాష్ ముదిరాజ్ అదేశానుసారం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్ పిట్టల వెంకటనర్సయ్య, పిట్టల వెంకటనర్సయ్య, డ॥ శీలం పాపారావు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నూతన అధ్యక్షులుగా రావుల హన్మంతరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రావుల హన్మంతరావు మాట్లాడుతూ.... నాపై నమ్మక ఉంచి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందకు రాష్ట్ర అద్యక్షులు బండా ప్రకాష్‌కి జిల్లా ముదిరాఆజు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజు బందువులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి సహయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి సైదులు, నల్లశ్రీనివాసరావు, రసాయనపు రామనాథం, అక్కి కోటయ్య, పగడాల అనంతరాములు, పరిశోధన రమేష్, గొడుగు నాగేశ్వరరావు, పందుల ఉపేందర్, చింతల వెంకన్న, బోయిన బలరాం, తీగల రాములు, శీలం రాంబాబు, నల్ల శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.




## కరాటేలో విజ్ఞాన్ విద్యార్థులకు గోల్డ్ మెడల్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో గల శ్రీ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ఇటీవల ఖమ్మంలో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ సాంబశివరెడ్డి సోమవారం తెలిపారు. కరాటేలో అలెక్స్, సందీప్, అశ్విని, జ్ఞానదీప్తి, అక్షర, అభిలాష్, యజ్ఞశ్రీలు గోల్డ్ మెడల్ సాధించారని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సురేష్, మాస్టర్ మృగన్, దుర్గాదేవి, రాం, రవికుమార్ పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలి

### -ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎండి గౌస్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*



సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎండి గౌస్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకే ఓసీ-4 నందు హౌజ్ కీపింగ్ కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత పనులు ఉన్న చోట కంపెనీ పర్మినెంట్ కార్మికులను మాత్రమే నియమించాలనే చట్టం ఉందన్నారు. అయినప్పటికీ సింగరేణి సంస్థ యాజమాన్యం చట్టాలు తుంగలో తొక్కి కాంట్రాక్టు కార్మికులను నియమిస్తుందన్నారు. అనంతరం పీకే ఓసీ-4 హౌజ్ కీపింగ్ కార్మికులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా అజ్మీర అన్నపూర్ణ, చైనీ సరస్వతి, ఉపాధ్యక్షులు బాడిష నాగలక్ష్మి, సహాయ కార్యదర్శిగా పోశెట్టి కుమారి, కోశాధికారిగా కాకి సత్యవతి, సభ్యులుగా డాలీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 పవర్ షక్షన్ కార్మికులు, అధికారుల ఆధ్వర్యంలో మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రాయినిపేట వలస ఆదివాసీ గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేశారు. పవర్ షక్షన్ ఇంచార్జి పి.సాయినాథ్, ఎ.రాందాసు, శంకర్, మాదా శ్రీనివాస్, నగేష్, సందీప్, జగన్, నాసర్‌పాషా, చారి, మార్క్బ ఆంటోని, రాంమోహన్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పినపాకలో బీఆర్ఎస్‌లోకి పలువురు చేరిక

### -మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*



పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మణుగూరు, పినపాక మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేసి హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి తారకరామారావు సమక్షంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పినపాక నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అక్కిరెడ్డి సంజీవరెడ్డి, సర్పంచ్ రామనాథం, మదార్ సాహెబ్, సోమరాజు, కుడితిపూడి కోటేశ్వరరావు, బూర్గుల నర్సయ్య, గొగ్గలి నర్సయ్య, సుబ్బారావు, లింగారెడ్డి తదితరులు గులాబీ కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అందరికి మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని అన్నారు. రాష్ట్రంలో, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి పెద్ద ఎత్తున ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో భారీ ఎత్తున చేరుతున్నారన్నారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్దే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం అని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న తహసీల్దార్ ఆఫీసు ఎదుట ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*




ఈ నెల 21న ప్రజా సమస్యల పై మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు అన్నారు. ఆయన సోమవారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కౌలు రైతులకు రైతు బంధు ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ. 6లక్షలు ఇవ్వాలని, ప్రతి నెల వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు ఫించన్ రూ. 6వేలు ఇవ్వాలని, పోడు సాగుదారులకు పట్టాలు అందజేయాలని, దళిత బంధు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్కే సర్వర్, సోందె కుటుంబరావు, తోట రమేష్, కణితి సత్యనారాయణ, జక్కుల రాజబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.స రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*

ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు కోరారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలో హమాలీ ఆఫీసు వద్ద జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 29,30,31 తేదీల్లో ఖమ్మంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు ఈ మహాసభలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుతల నర్సింహారావు, పల్లె సుధాకర్, గుండాల రమేష్, సోమిరెడ్డి, నర్సింహారావు, సాంబయ్య, శ్రీను, నాగేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మణుగూరు-బీమడోలు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మణుగూరు నుండి బీమడోలుకు కొత్త బస్సు సర్వీసు సోమవారం స్థానిక సురక్షా బస్టాండ్ నందు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కొలేటీ భవానీ శంకర్, బాబ్ జానీ, జావీద్ పాషా, మేకల రవి, రమాదేవి, షబాన, రాజ్‌కుమార్, గాజుల రమ్య, ఆర్టీసీ అధికారులు అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, డీఐ పీవీ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్19:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డిని సోమవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ నాయకులు స్థానిక జీఎం కార్యాలయంలో కలిసి పీకే ఓసీ-2 నందు పే డే సంఖ్య పెంచడంతోపాటు ఏరియాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకం రావు, అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, బానోతు కృష్ణ, సీహెచ్ అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలి

*అశ్వాపురం,డిసెంబర్19,ప్రభాతవార్త*



ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని సీఐ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ప్రమాదాలు నివారించేందుకు పలు సూచనలు చేశారు. వాహనదారులు బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటుబెల్టు పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మంచు పడుతున్నందున రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు తగ్గించాలని, రహదారుల మరమ్మతులు జరుగుతున్నందున వేగం తగ్గించాలని తెలిపారు. అశ్వాపురం పరిసర ప్రాంతం, భారజల కర్మాగారం, మొండికుంట, సీతారామపురం, గ్లొగూడెం, జగ్గారం, మిట్టగూడెం అధిక వాహనాల రాకపోకలతో కాలుష్యంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబసభ్యులను దృష్టిలో వుంచుకొని ప్రయాణాలు కొనసాగించాలని తెలిపారు.

# కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన నలుగురు కార్మికుల వారసులకు, మరణించిన కార్మికుని వారసునికి సోమవారం జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని, భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా



ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలనాన్నరు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన, తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించాలని తెలిపారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గనిలో పనిచేసేందుకు నలుగురికి, ఇల్లెందు ఏరియాలో పనిచేసేందుకు ఒకరికి నియామక ఉత్తర్వులను జీఎం అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, ఏజీఎం (ఈఅండ్ఎం) జి.ప్రభాకరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఇల్లెందు వార్త

## మహిళలకు దీపాలంకరణ పోటీల నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలని జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంలో సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏరియాలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉత్యోగులకు, సింగరేణి కుటుంబాల మహిళలకు సింగరేణి ఉన్నత పాఠశాలలో దీపాలంకరణ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవం వేడుకల్లో బహుమతులు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారులు జి.శ్రీహరి, పి.కృష్ణ, పాఠశాల హెడ్మాష్టర్ తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సంఘాల సుధాకర్, బొద్దుల శ్రీనివాసరావు, సేవా సమితి సెక్రటరీ కె.విజయ, సింగరేణి సేవా సమితి కో ఆర్డినేటర్ బి.కోటసాంబయ్య, కమ్యూనిషన్ కో ఆర్డినేటర్ అజ్మీర కిశోర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాతో ప్రజల వద్దకే వైద్యం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
కేసీఆర్ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రజల వద్దకే వైద్యం తేవాలనే ఆలోచనతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం 12వ వార్డులో బస్తీ దవాఖానాకు వార్డు కౌన్సిలర్ సిలివేరు అనిత సత్యనారాయణతో కలసి శంకుస్థాపన చేశారు. ప్రజలవద్దకే బస్తీ దవాఖానాల పేరుతో వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్యుడిని, సిబ్బందిని ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు ప్రయివేటు వైద్యశాలలకు వెళ్లి వేలకు వేలు ఖర్చుపెట్టే అవకాశం లేకుండా బస్తీ దవాఖానాలతో పాటు అన్ని రకాల పరీక్షలను చేయించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఇసుకపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ కడకంచి పద్మ, కండకంచి వీరస్వామి, శేఖర్, వెంకటయ్య, బంటు సోమయ్య, సలీం, రమేశ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా హయాంలోనే తెలంగాణ అభివృద్ధి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
తేదేపా అధికారంలోఉన్న సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలంగాణను అభివృద్ధి చేసింది తేదేపా ప్రభుత్వమేనని టీయ్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వీరమాచనేని రత్నాకర్‌రావు, సీనియర్ నాయకులు దేవినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సాంబ్కుతిక విభాగం ప్రధాన కార్యదర్శి కర్నాటి శంకర్, మహబూబాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 21న ఖమ్మంలో జరిగే చంద్రబాబునాయుడి భారీ బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తేదేపా ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, నారా చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేశ్‌బాబు, దేవినేని వెంకట రామారావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, నూక వెంకటేశ్వర్లు, శ్యామ్ తివారి, కంది రవి, మాటేలా రత్నాకర్, దేవరకొండ నవీన్, రమేశ్ పాల్గొన్నారు.



## హరిహర క్షేత్రంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోగల శ్రీ హరిహరక్షేత్రం ఆలయంలో అయ్యప్ప, శ్రీ వేకంటేశ్వరస్వామి ఫోటోలతో ముద్రించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, సబ్‌రిజిస్ట్రార్ సైదులు నాయక్, ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ కొప్పురావూరి భాస్కర్‌రావు, ప్రవీణ్‌గురుస్వామి(విమల్ ఫోటోస్టూడియో) ఆవిష్కరించారు. సోమవారం ఆలయంలోని అన్నదాన సత్రంలో ఈ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తర్వాత వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ శుభం జరగాలని ఆ అయ్యప్ప, వేంకటేశ్వరస్వామివార్లను కోరుకున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌కై వడివడిగా అడుగులు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందు పురపాలకాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో ఇల్లెందును జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిపేందుకు ఇల్లెందు పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావళిలు వార్డుల వారీగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా సోమవారం పట్టణంలోని 19వ వార్డు దాసరిగడ్డ ప్రాంతంలో వారు పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలపై ప్రజలు ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తాము నివసించే ఇళ్లతో పరిసర ప్రాంతాలను సైతం పరిశుభ్రంగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీల్లో కూరుకుపోయిన మురుగును సిబ్బందితో దగ్గరుండి తీయించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, జవాన్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో 'మహాన్నప్రసాదం'

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ప్రతి యేటా ఇల్లెందు శ్రీ హరిహర క్షేత్రంలో 41రోజులపాటు నిర్వహించే అన్నదానం మహాన్నప్రసాదమని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, సబ్‌రిజిస్ట్రార్ సైదులు నాయక్ అన్నారు. సోమవారం 30వ సబ్‌రిజిస్ట్రార్ సైదులునాయక్ కార్యక్రమానికి అన్నదాతగా స్వాములకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు శ్రీ హరిహర క్షేత్రంలో 14 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో గొప్పవిషయమన్నారు. ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ కొప్పురావూరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాన్నప్రసాదం 41రోజులపాటు నిత్యం అందించడం ఇల్లెందు ప్రాంత అయ్యప్ప మాలధారులకు గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో దాస్యం ప్రవీణ్ గురుస్వామి(విమల్‌ఫోటో స్టూడియో), మేకల నాగేశ్వర్‌రావవు గురుస్వామి, మూల మహేశ్ గురుస్వామి, బసవలిగం గురుస్వామి పాల్గొన్నారు.

## నేడు క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం నిరుపేద క్రైస్తవులకు పంపిణీ చేసే దుస్తులను మంగళవారం పట్టణంలో పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ కృష్ణవేణి తెలిపారు. ఇల్లెందు పట్టణంలోని 24 ఏరియాలో గల కమూణ్యనిటీ హాలులో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు వెళ్లడించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు దుస్తుల పంపిణీతో పాటు క్రిస్మస్ పండుగ సందర్భంగా విందు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కులను కూడా పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ వెళ్లడించారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు పట్టణానికి సమీపంలోని కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా (బొడ్రాయికుంట) గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాలధారణ స్వాములతో కలిసి పూజలు చేశారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా దేవానాయక్

**టేకులపల్లి, ప్రభాతవార్త :**



టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భూక్య దేవానాయక్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య నియామక పత్రాన్ని దేవానాయక్‌కు సోమవారం అందించారు. టేకులపల్లి మండలం కొత్తతండాకు చెందిన భూక్య దేవానాయక్ మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా నియమించినందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, రాష్ట్ర సీఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని తెలిపారు.

## క్రిస్మస్ దుస్తులు పంపిణీ



*ఎర్రుపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ఎమ్మార్వో కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పంపినీ చేశారు. పేద క్రైస్తవులకు బట్టలు పంపిణీలో ముఖ్య అతిథిగా హాజరై బట్టలు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మామునూరు, కండ్రిక, జమాలాపురం, ఇనగాలి గ్రామాలలో జరుగుతున్న పలు శుభకార్యాలకు, పలు కుంటుంబాలను మండల, స్థానిక ప్రజాప్రతినికధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పరామర్శించారు. మొదటిగా మామునూరు గ్రామంలో మల్లోరపు బాలాజీ ప్రమాదవశాతునత గాయపడగా వారిని పరామర్శించారు. అనంతరం ఇస్మాయిల్ తండ్రి స్వల్ప అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు. అనంతరం రాగవరపు సాంబయ్య అన్న ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని, మల్లారపు శ్రీనివాసరావు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. బంజర సర్పంచ్ రంగాస్వామి, ఇతర అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమానికి హాజరైనారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ పొట్టపింజర చిట్టిబాబు తల్లి మరణించడంతో వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమయాల వేసి నివాళులర్పించి వరి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎమ్మార్వో చారి, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎఎంసీ చైర్మన్ మూల్పురి శ్రీనివాసరావు, మొగిలి అప్పారావు, కొండిపటి సాంబశివరావు, సర్పంచ్ పురుషోత్తంరాజు, దేవరకొండ రవి, వివిధ హోదల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై ఎంపీపీ సమీక్ష



*ఎర్రుపాలెం,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలలో జనవరి 18 నుండి ప్రరంభం కానున్న కంటి వెలుగు 2వ కార్యక్రమం సన్నాహక సమావేశం ఎర్రుపాలెం మండల కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో తిరుమలచారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, డా॥ రాజు, ఎపీఎం వెంకటేశ్వర్లు, ఎల్‌డీసీ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం తరలిస్తున్నవారిపై కేసు

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :*



డివిజన్‌కేంద్రంలో ఘన్‌పూర్ అలాగే టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న

లారీని పట్టుకోవడం జరిగిందని ఏసీపీ రఘుచందర్ సోమవారం తెలిపారు. లారీలో సరఫరా చేస్తున్న సుమారు 7లక్షల విలువగల 220క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతోపాటు లారీని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న హన్మకొండకు చెందిన చింతల మహేందర్, మడికొండకు చెందిన కడమంచి రాజశేఖర్, తూర్పాటి రామ స్వామి, మోటం రాజు, లారీ డ్రైవర్ హరి, కంటి రమేష్‌పై కేసు న మోదు చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీలు జితేందర్‌రెడ్డి, డి.రఘుచందర్, సీఐ అల్లె రాఘవేందర్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నిసార్‌పాషా, పాల్గొన్నారు.

## తెలుగుదేశానికి పూర్వ వైభవం తీసుకువద్దాం...



*ఎర్రుపాలెం,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి మరలా తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పూర్వవైభవం తేవలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకురాలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి తులసి సోమవరం పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు దోమందుల సామేలు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గోని మాట్లాడుతూ.... ఈ నెల 21న ఖమ్మం పట్టణంలో తెలంగాణ రాష్ట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభకు మన ప్రియతమ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని తెలిపారు. అదే విధంగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శాసన సభ్యులు పెదనద ఎత్తున హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాలు, అవసరాలకు పార్టీ మారిన కార్యకర్తలు ఇప్పటికి తెలుగుదేశం వైపే ఉండి పనిచేస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎవ్వరు కొనలేరని ప్రతి ఒక్కరూ పాఈర్ట కోసం పనిచేసే సైనికులన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి అధికార టీఆర్ఎస్ శ్రేణులకు వణుకుపుట్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమందుల సామేలు, జిల్లా నాయకులు గూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, సామినేని రామారావు, గురజాల సత్యనారాయణ, దేవరకొండ మోహన్‌రావు, బొగ్గుల సత్యనారాయణరెడ్డి, జి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ

*ఎర్రుపాలెం,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*



ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ మామునూరు రెవిన్యూ పరిదిలోని పొలం నుండి ధాన్యం తొలుకొని వస్తుండగా ఆర్ అండ్ బి రహదరి ఎక్కు సమయంలో ద్విచక్ర వాహనంపై మామునూరు వైపు నుంచి అయ్యవారిగూడెం వైపు వెలుతున్న కొట్టి జోజి వయస్సు (35)కు ఎడమ కాలు, చెస్ట్‌కు, ముఖంపై గాయాలు అయినవి వెంటనే అంబులెన్స్‌లో ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ బి శ్రీనివాసరావు, రాజులదేవరపాడు పై కేసు నమోదు చేసినట్లు ఎర్రుపాలెం ఎస్సై ఎం సురేష్ తెలిపారు.

## ఊట్కూరులో క్రీడా పోటీలు



*కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మధర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో సోమవారం క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులకు, విద్యార్ధులకు వాలీబాల్, కబడ్డీ, కోకో, స్కిప్పింగ్, లెమన్ స్పూన్ తదితర పోటీలను సర్పంచ్ కోడెం సులోచన రాంబాబుల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సులోచన మాట్లాడుతూ.....యువత క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఐక్యమత్యాన్ని పెంపొందింస్తాయన్నారు. మదర్ తెరిసా యూత్ క్రీడ పోటీలను నిర్వహిస్తుండటం, గ్రామీణ క్రీడలకు జీవం పోస్తుండటం అభినందనీయమన్నారు. క్రీడా పోటీల్లో క్రీడాకారులు పాల్గొని ప్రతిభను చాటిచెప్పి విజేతగా నిలవాలని ఆమె కోరారు.




## సిఐటియు రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి




*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

ఈనెల 21,22,23 తేదీలలో సిద్ధిపేటలో మూడు రోజుల పాటు జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ వారి వారి సమస్యల పరిష్కారం కోసం మహాసభల్లో దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్, కేశుపాక నర్సింహారావు, మూల అప్పన్న, బాణాల వరలక్ష్మి, అల్లాడి రూపమ్మ, నూనె తిరుపతమ్మ, రాణి కుమారి, రమాదేవి, లక్ష్మయ్య, రమేష్, నరసయ్య, భాస్కరరావు, బండారు సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్లు మంజూరు పట్ల హర్షం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలానికి ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి పలు గ్రామాలకు బిటి రోడ్లు మంజూరి పట్ల స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని నారంవారిగూడెం నుండి గుర్రాలచెరువు గ్రామం వరకూ రూ.1.78కోట్లు, రెడ్డిగూడెం నుండి సుద్ధగోతుల గూడెం వరకూ రూ.43లక్షలతో బిటి రోడ్డు మంజూరి కాబడ్డాయని వీటికి నేటి నుండి జనవరి 3వ తేదీ వరకూ టెండర్లకు సమయం ఉంటుందని తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీస్ దాడులు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

పేకాట స్థావరంపై సోమవారం పోలీస్ దాడులు చేశారు. అశ్వారావుపేటలో పేకాట ఆడుతున్న సమాచారం అందుకున్న పోలీస్‌లు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వరి వద్ద రూ.7370ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## సబ్‌జైలులో ముద్దాయి ఆకస్మిక మృతి

**-గుండెపోటుతో మృతిచెందినట్లుగా సమాచారం**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన చెవుల చరణ్ (23) భద్రాచలం సబ్‌జైలులో శిక్ష అనుభవిస్తూ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... కాకర్లకు చెందిన చెవుల చరణ్ అనేక దొంగతనం కేసుల్లో ముద్దాయిగా కొనసాగుతూ గత మూడు నెలల క్రితం జూలూరుపాడు పోలీసులు కేసు నమోదు చేసి భద్రాచలం మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరుపరచడం జరిగింది. మేజిస్ట్రేట్ కోర్టు జడ్జీ విచారణ అనంతరం ముద్దాయిని రిమాండ్ చేయడం జరిగింది. గత మూడు నెలల నుండి సబ్‌జైలులో ఉన్న ముద్దాయి అకస్మాత్తుగా అనారోగ్యంతో కుప్పకూలడం జరిగిందని, అతనిని హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలియజేయడంతో భద్రాచలం టౌన్ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## క్షేత్ర పర్యటనలో పాల్గొన్న కారేపల్లి విద్యార్థులు

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 19*

మండల పరిధిలోని మాదారం డోలమైట్‌మైన్‌ను సోమవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు క్షేత్రపర్యటన నిర్వహించి మైన్స్ పనిచేసే విదానంపై అవగాహన పెంచుకున్నారు. కళాశాలకు చెందిన మెకానిక్ టెక్నీషియన్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఓజెటి శిక్షణలోబాగంగా డోలమైట్ మైన్స్‌లో భారీ యంత్ర పరికరాలు క్వారీ, ఇతర ప్రాంతాలను స్వయంగా వీక్షించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఏడాది విద్యార్థులు 45 మంది క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. మైన్స్ అధికారులు ఒక్కో విబాగానికి సంబందించి వాటి పనితీరు విభాగం ప్రాధాన్యత



అంశాలకు విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల మీటకోటి సింహాచలం, వృత్తి విద్యా అద్యాపకులు దుర్గా ప్రసాద్ , సుధీర్ , లాబ్ అసిస్టెంటు రాంబాబు పాల్గొన్నారు.




## చిన్నారి జోషికరత్నను ఆశీర్వదించిన మదన్‌లాల్



*వైరా,డిశెంబర్19,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో షిరిడి సాయిబాబా ఆలయం నందు మిట్టపల్లి రాఘవరావు మనువరాలు జోషికరత్న అన్నప్రసన్న కార్యక్రమానికి వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, కారుకొండ బోస్ సాదం సాయి, మడిపల్లి కృష్ణ, నల్గొండ నాని, నల్లమోతు లక్ష్మీనారాయణ, నల్లబోలు వెంకటరెడ్డి, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మజీద్ కమిటీ నూతన అధ్యక్షులుగా మీరాసాహెబ్



*వైరా,డిశెంబర్19,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలో గల హజరత్ అలీ ఇబ్నేహతాలీబ్ మజీద్ కమిటీ అధ్యక్షులుగా షేక్ మీరాసాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ మీరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత పెద్దలు షేక్ సోందు సాహెబ్,షేక్ వలిజాన్ తదితర ముస్లిం పెద్దల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ రసూల్, సెక్రటరీగా షేక్ గౌస్‌పాషా, కార్యదర్శిగా షేక్ రెహమాన్‌తో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. సదర్ వర్కింగ్ సదర్ మాట్లాడుతఊ మాపై నమ్మకంతో మమ్ములను ఎన్నుకున్నందుకు తమ నమ్మకాన్ని వమ్ము కానీయమని, ప్రతి అభివృద్ధి పనికి కార్యవర్గ సభ్యుల సలహాలు, సూచనలు మత పెద్దల సూచనల మేరకు మజీద్‌ను అభివృద్ధి పథంలో నడుపుతామని, ముస్లీంలకు ప్రభుత్వపరంగా రావాల్సిన నిధులు సంబంధిత ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి నిధులను రాబడతామని, శక్తివంచన మేరకు మజీద్‌ను అభివృద్ధి చేస్తామని ముస్లీం సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మజీద్ కమిటీ సదర్‌లు సయ్యద్ అన్వర్, షేక్ కౌసర్, సయ్యద్ అహ్మద్‌పాషా, సయ్యద్ అతావుల్లా, పఠాన్ యాకూబ్‌పాషా, పఠాన్ జాని, షేక్ రంజాన్, షేక్ గౌస్, షేక్ రెహ్మాన్ తదితర ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగం పై ట్రాన్స్‌కో ప్రచారం

*కామేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:*



విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.నేటి నుంచి ప్రతి రోజు త్రీ ఫేస్ కరెంట్ వ్యవసాయానికి వినియోగించే రైతుల కొరకు రాత్రి 11:30 నుండి ఉదయం 6:30వరకు వినియోగించుకోవచ్చని, మరలా ఉదయం 10:30 నుండి సాయంత్రం 6:30వరకు సరఫరా చేయాలని పై అధికారులు తెలిపారని అన్నారు.కావున రైతులు పైన తెలిపిన సమయానుకూలంగా వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



*కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ కోరారు. మద్దులపల్లి గ్రామంలో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడు తూ....రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కూడా కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు.నిధులేమో...? కేంద్రానివి ప్రచారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిది అని విమర్శించారు.వైకుంఠదామాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డ్ నిర్మాణాలు కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు.అర్హులైన వారందరికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వ ధనం ఉందని స్పష్టం చేవారు.ఫసల్ భీమా యోజన ,ఉజ్వల గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జన్దన్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలవాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియ



*కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల టీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య కుమార్తె ప్రసన్నకుమారి, కరుణాకర్ నిశ్చితార్థం వేదుక ఊట్కూర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం సాంప్రదాయబద్దంగా ఘనంగా నిర్వహించారు.ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లాల్‌సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేలోతు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ సునీత, సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, వార్డు సభ్యులు రాయల లక్ష్మయ్య, గ్రామ పెద్దలు కోటగిరి రాము, భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, మాజీ సర్పంచులు కొర్రా ద్వాలి, మూడు కృష్ణప్రసాద్ నాయక్, కీసర విష్ణువర్దన్‌రెడ్డి, గండమాల చందర్‌రావు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, గుడివాడ శ్రీనివాస్, మేదర శ్రీనివాసరావు,ఎండి జావిద్, పాస్టర్ దొడ్డిగర్ల ప్రభుదాస్, కాలంగి చలమయ్య, యన్నమాల సుశీల, అజ్మీర చిన్ని తదితరులు పాల్గొన్నారు.వేడుకను చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనల ద్వారా సాంప్రదాయబద్దంగా ఘనంగా నిర్వహించారు.క్రైస్తవ సోదరులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

## ఇంటి స్థలంలోనే ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వండి



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 19*

తెలంగాణ ప్రభుత్వం సొంత ఇంటిస్థలం ఉన్న లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం నిదులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం చీమలపాడు ఇతర ప్రాంతాలకు చెందిన మహిళలు ఇంచార్జి ఎంఆర్వో లక్ష్మీ మ్రకి అర్జీ పెట్టుకున్నారు. బాదితుల విన్నపాన్ని అధికారుల దృష్టికి తీసుకెళతామని ఎంఆర్వో తెలిపారు. గత కొన్నేళ్లుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం పలు మార్లు దరఖాస్తులు చేసుకున్నా ఎవరూపట్టించుకోలేదని నిరసన తెలుపుతూ 50 మందికి పైగా మహిళలు ఎంఆర్ఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు ఈ సందర్బంగా సిపిఎం నాయకులు కొండబొయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ డబుల బెడ రూం ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం సొంత ఇంటిస్తలంలోనే నిరా ్మణాలు చేపడతామని తెలిపిన క్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని అన్నారు. ఇల్లులేని నిరుపేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలన్నారు. ప్రబుత్వం ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీ మేరకు పథకాలను కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కె నరేంద్ర, గిరిజన సంఘనాయకులు వజ్జారామారావు, పాల్గొన్నారు.

## సమయపాలన పాటిస్తూ శ్రద్దగా నేర్చుకోవాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 19*

విద్యార్థులు సమయపాలన పాటిస్తూ శ్రద్ధగా విద్య నేర్చుకోవాలని కారేపల్లి ఎస్ఐ రామారావు తెలిపారు,కారేపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అద్యక్షతన విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. నేడు విద్యార్థులు మోబైల్స్‌ను అతిగా వినియోగించటం వల్ల తమ జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారని,విద్యార్థులు ఇంటర్ దశలోనే ఎక్కువగా చెడిపోవడానికి అవకాశం ఉంటుందని ఇది ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఉన్నత స్తానాన్ని పొందే ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ విద్యపైనే దృష్టిసారించాలన్నారు. క్రమశిక్షణ ఉంటే ఉత్తమపౌరులుగా రాణించటంతో పాటు ఉన్నత ఉద్యోగులుగా వివిధ రంగాలలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, మోహన్, అద్యాపకులు మల్లిక, దుర్గా ప్రసాద్, లక్ష్మీనారాయణ, యాకయ్య,రాంబాబు, బాబురావు, విజయేందర్ వనతి, కవిత, కృష్ణవేణి,రజని, పద్మావతి పాల్గొన్నారు

## నల్లబ్యాడ్జీలు ధరించి ఏఎన్ఎంల నిరసన

*కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఏఎన్ఎంలు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవరం నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా గత 3రోజులుగా ఏఎన్ఎంలు ప్రభుత్వం పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం పనివారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. .పని భారాన్ని తగ్గించాలని, క్లిష్టమైన రిపోర్టుల ఒత్తిడిని నియంత్రించాలని కోరారు.బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు.సరిపడా సిబ్బంది నియమించాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో అరుణ, రమాదేవి, సక్కుబాయి, నవత, సునీత, చంద్రిక, భూలమ్మ, తులసి, గురవమ్మ, ప్రమీలరాణి, ఉండాడి నాగేంద్రమ్మ, రమణ, ముంతాజ్, చిన్ని, రేణుక, రాణి తదితరులు పాల్గొన్నారు

# స్మశాన వాటికనందు భారీ శివుడి విగ్రహం ఏర్పాటు స్ఫూర్తిదాయకం





*పెనుబల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వీయం. బంజర్ స్మశాన వాటిక నందు గ్రామ పెద్దలు వేముల నరసింహారావు, బాబురావు వారి సోదరులు, వారి నాన్న వేముల వెంకట నారాయణ జ్ఞాపకార్థం భారీ శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని సోమవారం ఇల్లెందు మాజీ శాసనసభ్యులు వంగా సుబ్బారావు ప్రత్యేక అతిధిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వియం. బంజర్ గ్రామంలో స్మశాన వాటికలో వేముల నరసింహారావు పెద్ద మనసుతో వారి తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటూ వారి జ్ఞాపకార్థం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గ్రామానికి అంకితం చేయడం చాలా స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా వేముల వెంకట నారాయణని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విశిష్ఠ అతిధి సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్ మాట్లాడుతూ డబ్బు సంపాదించడమే పరమావధి కాదని, దానిని సేవా కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా తమ దాతృత్వాన్ని చాటుకోవచ్చని, అదే విధంగా ఎదుటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి సహాయం చేయడం కూడా చాలా ముఖ్యమని, సంపాదించే వ్యక్తులు ఇలా దాతృత్వం వలన చిరస్థాయిగా మిగిలిపోతారని, అదే విధంగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న త్రాగుడు, ధూమపానం, జూదం తదితర గుణాల వలన వ్యక్తిత్వాలు కోల్పోయి, జనాలు మృగాలుగా మారుతున్నారని, ప్రతి ఒక్కరు వాటికి దూరంగా ఉండి మంచి వ్యక్తులుగా వ్యవస్థను బాగు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ వేముల నరసింహారావును, వారి కుమారులు జూనియర్ వెంకట నారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంగా గిరిజాపతిరావు, వంగా దాము, బజ్జూరి వెంకటేశ్వర్లు, ఇరువురి రమేష్, గౌడ సంఘం మండల అధ్యక్షురాలు పంది వెంకటేశ్వరరావు, చలమాల విఠల్‌రావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అభయా లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరి కాపు హరిబాబు, బోగ్రా వెంకటేశ్వర్లు, వేముల కృష్ణయ్య, వేముల రవి, మేకతొట్టి కాంతయ్య, మాజీ సర్పంచ్ మంగు, బెడ బుడగ సంఘం నాయకులు సంజీవ, బజ్జూరి నాగేశ్వరరావును వేదిక పంచుకోగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా గోపిశెట్టి వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వేముల పెదబాబురావు, వేముల దుర్గా ప్రసాద్, వేముల కుటుంబ సభ్యులు, వంగా చెంపయ్య, మల్లెల సతీష్, గోదా శ్రీనివాసరావు, చలమాల నరసింహారావు, జిల్లెల్ల ప్రసాద్, ఎస్‌వికె. ప్రసాద్, వత్సవాయి కనకాచారి, మల్లెల రాంబాబు, గోనెగంటి లక్ష్మీనారాయణ, మల్లెల రాజ, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతు రాజ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతికి కృషిచేస్తుంది

*పెనుబల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

రైతు రాజ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతికి కృషిచేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూధన్, టీఎస్ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బయ్యన్నగూడెం నర్సరీలో రైతులకు పామాయిల్ మొక్కలను పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రైతన్నల శ్రేయస్సే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకే వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేపడుతున్నామని, రైతుల వ్యక్తిగత వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం విశిష్ఠ కృషిచేస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ఎంతో లాభదాయకంని, మూడు సంవత్సరాలు నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడుకోగలిగితే 30 సంవత్సరాల వరకు మన కుటుంబాన్ని జీవన ఉపాధి కల్పిస్తూ ఆయిల్‌ఫామ్ సాగు తోడ్పాటునందిస్తుందని, కోతుల బెడద,



జంతువుల నుండి ఎలాంటి నష్టం ఉండదని, ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడి మొక్కలను అందిస్తూ, డ్రిప్ సబ్సిడి సౌకర్యం కూడా కల్పిస్తుందన్నారు. రైతుకు భారం కాకుండా రవాణా ఖర్చులు కూడా ఆయిల్‌ఫామం సంస్థనే భరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించి రైతుకు వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలైఖ్య, తహాశీల్దార్ రమాదేవి, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, పెనుబల్లి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి సలహాదారు లక్కినేని వినీల్‌బాబు, ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సొసైటి చైర్మన్ చింతనిప్పు సత్యం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్లూరులో ఎమ్మెల్యే సండ్ర పర్యటన

*కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కల్లూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ కల్లూరు మండల అధ్యక్షులు పాలెపు రామారావు తెలిపారు. చెక్కులతో పాటు క్రిస్టమస్ కానుకగాపాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తారని, కల్లూరు మండల పాస్టర్లు, లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యర్తలు, అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 19*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20న మంగళవారం మధ్యాహ్నాం ఒంటిగంటకు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో బి రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు,కోఆప్టెడ్ సభ్యులు, జడ్పిటిసిలు, పంచాయతీ సర్పంచ్‌లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## మిర్చి తోటలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 19*

శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా మిర్చితోటను పరిశీలించారు. పొలం సర్వే చేయు విధానం విస్తీర్ణంలో సర్వే నంబర్‌లో ఎలా లెక్కిస్తారో సర్వేయర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, రాధిక పాల్గొన్నారు




## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



*సతుపల్లి, ప్రభాతవార్త :*

సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపాల్ చైర్మన్ కొసంపుడి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్య హాజరై క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర విభజన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను వారి పండుగలకు ఆదరించి వస్తున్నారని సర్వ మతాలకు భిన్నంగా తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తువస్తుందని ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ మధులు అన్నారు. ప్రతీ ఏటా క్రిస్మస్ పండుగకు ముందుగానే సెమీ క్రిస్మస్ వేడుకలు ఏర్పాటు కైస్తవ ఫాదర్లకు ప్రభుత్వ పరంగా విందును ఏర్పాటి చేసి మరియు దుస్తులను వారికి అందజేయటం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ మధులు అన్నారు. ఈకార్యక్రమంలో ఫాస్టర్‌లో కే.కరుణకర్, జయరాజు, సేమ్యల్, ఏసీపీ ఎన్.వెంకటేష్, సింగరేణి పీవో ఎస్.వెంకటేశ్వరచారి, మున్సీపాల్ కమీషనర్ కే.సుజాత, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే.రఫీ, మల్లురు అంకంరాజు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లపునేని పవన్, కౌన్సిలర్లు ఏ.అనిల్, రఘు, ఎస్ఐ రాము, ఫాస్టర్‌లు, కైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సండ్ర, మధు పరామర్శలు



*పెనుబల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామంలో మృతిచెందిన పలు కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసూధన్‌రావు పరామర్శించారు. మృతిచెందిన చీరాల రమణ, వేముల చెన్నారావుల కుటుంబాలను పరామర్శించి, వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యమ్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల ఎంపిపి లక్కినేని అలైఖ్య వినీల్, గ్రామ నాయకులు కోమటి ప్రసాద్, పోతురాజు సుమన్, గోసు సురేష్, బాజిని కృష్ణ, పరసా వెంకట సత్యం పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా



*కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో సోమవారం జరిగిన లక్కినేని వెంకటేశ్వరరావు, లక్ష్మీ దంపతుల కుమారుడు సాయి దినేష్, నాగా అనూష వివాహ రిసెప్షన్ వేడుకకు ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలు సాధించి కళాశాల ప్రతిష్టను పెంచండి

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*
విద్యార్థులు మంచి ఫలితాలతో ఉత్తీర్ణను సాధించి కళాశాల ప్రతిష్టను పెంచాలని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకుడు సాధు రాధాకృష్ణమూర్తి వెల్లడించారు. ఇటీవల నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన ఇనుప గ్రిల్స్‌ను ఆర్థిక విరాళాలుగా అందించిన దాతలకు సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విరాళాలు అందచేసిన దాతలకు, పూర్వ విద్యార్థులకు కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ, అధ్యాపకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకుడు సాధు



రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ 1960-70 విద్యా సంవత్సరంలో నేలకొండపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడిందని ఆయన చెప్పారు. భక్తరామదాసు పుట్టిన జన్మస్థలంలో ఏర్పడిన ఈ విద్యా సంస్థలో చదువుకోవడం చాలా అదృష్టమని ఆయన అన్నారు. అలాగే, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ పి.వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధించిన అన్ని గ్రూప్‌ల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నదగు పారితోషకంను అందచేయనున్నట్లు ఆయన ప్రకటించి, అప్పటికప్పుడు రూ.10వేలు విరాళంను అందచేసారు. పూర్వ విద్యార్థి సాధు రాంప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి గోల్డ్‌మెడల్ ఇస్తానని ఆయన ప్రకటించారు. ఇక్కడి కళాశాల పూర్వ విద్యార్థులైన దాతలు తాము చిన్నప్పుడు ఈ కళాశాలలో చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను ఆనందోత్సవాలతో పరస్పరం గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుఎన్నారు. ఈ సమావేశంలో టిజివో జిల్లా అధ్యక్షుడు, సివిక్స్ అధ్యాపకుడు గణేష్, కళాశాల పూర్వ విద్యార్థి, వైద్యుడు డాక్టర్ నూతక్కి రామకోటేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు స్యనారాయణరెడ్డి, గురవయ్య, ఆర్.అమోస్, భరత్, సూర్యప్రకాష్, లక్ష్మణ్, ప్రమోదు, భాస్కర్, అరుణ, ప్రియాంక, తిలక్, బాలకృష్ణ, రవి, శివ, పాషా , రాఘవమ్మ, కళ్యాణీ, నాగశ్రీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
మండల పరిధజలోని సుబ్లేడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం శంకుస్థాపన పూజ కార్యక్రమంలో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించుకోవడం సంతోషదాయమని ఆయన అన్నారు. ఆలయ నిర్మాణానికి నా వంతు సాయం అందిస్తానని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కూరపాటి పార్వతి తన భరనత వెంకటరననత ఇటీవల మిషన్ భగీరధ పనికి వెళ్ళే విద్యుత్ షాక్ గురై రెండు కాళ్ళు పోయాయని, బోరున



విలపించగా స్పందించిన ఎమ్మెల్యే కందాళ రూ. 20వేలను వెంకటరత్నంకి ఇచ్చారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి మీకు రావాల్సిన నష్టపరిహారాన్ని ఇప్పిస్తారన్నారు. పాలేరు క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 39చెక్కులకు గాను రూ 14,76,000లు లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, మండల రైతు బంధు కన్వీనర్ చావ శివరామకృష్ణ, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ వాలూరి మోహన్‌రావు, పోలెపొంగు రామచంద్రు, పోలెపొంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ తెలంగాణ పోరాటంలో కమ్యూనిస్టుల కీలకపాత్ర

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*
సాయుద తెలంగాణ పోరాటంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని రైతు సంఘం రాష్ట్ర నాయకులు భగం హేమంతరావు సోమవారం పేర్కొన్నారు. సాయుధ తెలంగాణ పోరాటంలో వీరోచితంగా పోరాడి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎదురుగా కృషి చేసిన రావూరిఉ బుచ్చిరామయ్య, ఆళ్ళ సీతారామయ్య 48వ వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని అరుణ పతాకాన్ని ఆవిష్కరించి రవూరి బుచ్చి రామయ్య, ఆళ్ళ సీతారామయ్య చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ



అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరటంలో భూస్వాములకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి వందల ఎకరాల భూమి వేద ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీలకే దక్కుతుందని ఆయన అన్నారు. రావూరి బుచ్చి రామయ్య విశాలాంధ్ర పత్రిక ప్రచారంలో భాగంగ వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఎంతో బాధాకరం. ఆయన మృతి చెందిన 48ఏళ్ళ తర్వాత కూడా ఆయన వర్ధంతి జరుపుకుంటున్నామంటే వారు పార్టీ కోసం ఎంత కృషి చేశారో అర్థమౌతుందని అనానఆనరు. ఈ కార్యాక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి కాసాని శ్రీను, మండల నాయకలు ఇంటూరి వెంకటేశ్వరరావు, మదం రంగయ్య, కొమ్ము రాజేష్, న్యూడెమోక్రసీ నాయకులు సూరబోయిన మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పై రాజీలేని పోరాటాలు సాగిస్తాం

*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*
రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పై రాజీలేని పోరాటాలు సాగిస్తామని నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు,
మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం రాత్రి కొరట్లగూడెం గ్రామం నందు సిపిఎం గ్రామ శాఖ సమావేశం ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శి షేక్.లాల్‌పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29,30,31 తేదీలలో ఖమ్మం నగరం నందు జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహసభలకు అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ కూలీలు, యువకులు, మహిళలు తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు.



ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, బండి రామ్మూర్తి, దేగల వెంకటేశ్వరరావు, గాదె క్రాంతికిరణ్, గురిజాల వెంకటేశ్వర్లు, చల్లగుండ రమేష్, సిరికొండ వెంకట్రావమ్మ, దేగల హరిప్రసాదు, మంకెనపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎరువు అమ్మకం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*
మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ప్రజల నుండి సేకరిస్తున్న తడి, పొడి చెత్తను వేరు చేసి పట్టణంలోని పానగల్లు రోడ్డులో గల డంపింగ్ యార్డు నందు స్వచ్ఛమైన ఎరువును తయారు చేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ కె.వి రమణాచారి సోమవార ం ఒక ప్రకటనలో తెలిపారు. 5 కెజిల ఎరువు బ్యాగును పట్టణ ప్రజలకు రూ. 65లకు మున్సిపల్ కార్యాలయంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు.




## ఎమ్మెస్పీ రిలేనిరాహారదీక్షలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*
పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం పిఎస్సార్ సెంటర్ నందు రిలే నిరాహరదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వంగూరి ఆనందరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించకపోతే బిజేపి పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష రాజకీయ పార్టీలను తమ వాడలలోకి రాకుండా అడ్డుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా, మండల నాయకులు పగిడికత్తుల ఈదయ్య, పొట్టపింజర బాలస్వామి, సురేష్, బండి కరుణాకర్, గుండెపోగు శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, వంగూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పల్టీకొట్టి బోల్తాపడింది

*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*



గువ్వలగూడెం గ్రామం వద్ద సోమవారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీకొట్టి నీటిగుంటలో బోల్తా పడింది. ఈ‌ ప్రమాదంలో టాక్టర్ డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ట్రాక్టర్ ఈ ప్రమాదంకు గురైంది. ఆతర్వాత నీటి గుంటలో పడిన ట్రాక్టర్‌ను జేసిబి సహాయంతో బయటకు తీసారు.

## ఆర్టీసిబస్ ఢీ కొని వృద్ధురాలికు తీవ్రంగా గాయాలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు సోమవారం పొట్టపింజర భద్రమ్మ (70) అనే వృద్ధురాలును ఆర్టీసిబస్ ఢీకొట్టడంతో తలకు తీవ్రంగా గాయాలైనాయి. బోదుబండ గ్రామంకు చెందిన పొట్టపింజర భద్రమ్మ స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు ట్రాఫిక్ మద్యలో చిక్కుకు పోయింది. ఎటుప్రక్కకు వెళ్ళాలో తెలియక అయోమయంలో ఉన్న వృద్ధురాలు భద్రమ్మను కోదాడ నుంచి వస్తున్న ఆర్టీసిబస్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భద్రమ్మను పోలీసులు నేలకొండపల్లి హస్పిటల్‌కు తరలించి ప్రాధమిక చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*ముదిగొండ,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు స్కూల్ ప్రిన్సిపాల్ అమూల్య అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మధర్ అంతోనమ్మ, సిస్టర్ ఆన్ రోస్, షాదర్ ప్రేమ్‌సాగర్, బ్రదర్ సంతోష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. దీంతో హైస్కూల్‌లో కొత్త వాతావరణం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాడెంట్ సిస్టర్ మౌనిక, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కోటి అనంతరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 28న భద్రాద్రి రాముడి దర్శనార్థం రానున్న భారత రాష్ట్రపతి

**-ఏర్పాట్లులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలి**

**-ఏర్పాట్లను పరిశీలించి జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ డా.వినీత్**



భద్రాచలం, ప్రభాతవార్త : ఈనెల 28న భారత రాష్ట్రపతి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానముకు విచ్చేయుచున్నందున దానికి సంబంధించిన ఏర్పాట్లు చాలా పకడ్బందీగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు



చేస్తున్న సౌకర్యాలపై జిల్లా ఎస్పీ వినీత్‌తో కలిసి అలధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా బిపిఎల్ గెస్ట్ హౌస్‌ను, బిపిఎల్‌లోని పాఠశాల ఆవరణలోని హెలిపాడ్ గ్రౌండ్‌ను పరిశీలించి అనంతరం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుకొని భారత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను చూసిన అనంతరం చుట్టూ కార్పెట్లను వేయించాలని, చలువ పందిళ్లకు సంబంధించిన శ్యామ్యానాలను అందంగా అమర్చాలని దేవస్థానంలోని ఖాళీ ప్రదేశాల చుట్టూ భారీకేడ్లను నిర్మించాలని అన్నారు. రాష్ట్రపతి దర్శనం చేసుకుని పరిసరాల చుట్టూ పచ్చ రకం కార్పెట్లు అమర్చాలని దేవస్థానంలోని ఖాళీ ప్రదేశాల చుట్టూ భారీ కేడ్లను నిర్మించాలని అన్నారు. రాష్ట్రపతి వెంట వచ్చే సెక్యూరిటీ సిబ్బంది సూచనల మేరకు దర్శనంకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఏర్పాట్ల విషయంలో ఎటువంటి అశ్రద్ధ చేయకూడదని, ఈనెల 23 వరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సంబంధిత అధికారులు చేస్తున్న ఏర్పాట్లను దేవస్థానం ఈవో దగ్గరుండి చూసుకోవాలని, అలాగే ప్రసాదం ఆవిష్కరణకు సంబంధించిన శిలాఫలకం చాలా అందంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆవిష్కరణ అయ్యేవిధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం టొబాకో బోర్డులోని హెలిపాడ్ పరిశీలించి సంబంధిత అధికారులను తగిన సూచనలు ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకొని రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రోహిత్‌రాజ్, జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రత్నకుమారి, దేవస్థానం ఈవో శివాజీ, ఈఈఆర్ అండ్ బి భీమ్లాల్, ఓఎస్‌డి సాయిమనోహర్, డిడి ఏవియేషన్ వినయ్, భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, దేవస్థానం డీఈ రవీరందర్, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, వైద్యశాఖ సమన్వయ అధికారి రవిబాబు, టౌన్ సీఐ నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాన్‌టీచింగ్ అభ్యర్థులకు కంప్యూటర్ టెస్ట్ ఆధారంగ ప్రత్యేక టెస్ట్ విజయవంతం

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం(ఐటీడీఏ), ప్రభాతవార్త :



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సంబంధించిన రిక్రూట్మెంట్ కంప్యూటర్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడానికి ప్రత్యేక టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఆర్సిఓ గురుకులం ఇంచార్జ్ డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం వైటిసీలో ఈఎంఆర్ఎస్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమానికి ఆయన పాల్గొని కంప్యూటర్ ద్వారా టెస్టింగ్ నిర్వహిస్తున్న అభ్యర్థులకు సూచనలు సలహాలు ఇస్తూ ఏంఆర్ఎస్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ సెక్రటరీ అసిస్టెంట్లను కంప్యూటర్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని, అందుకు అభ్యర్థులు ఎటువంటి భయాన్ని మనసులో పెట్టుకోకుండా కంప్యూటర్ టెస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ఈ పరీక్షను మేధాశక్తిని ఉపయోగించి పరీక్షలు రాసి ఈ పోస్టులలో నియామకం అయ్యేలా కృషి చేయాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. కంప్యూటర్ టెస్ట్ పరీక్ష ఎస్ఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున్న అభ్యర్థులకు ఏమైనా సందేహాఉల ఉంటే వారి యొక్క సిబ్బంది ద్వారా తెలుసుకొని ఈ యొక్క స్క్రీనింగ్ టెస్ట్ చాలా జాగ్రత్తగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం నరేందర్, స్టాటిస్టికల్ విభాగం సిబ్బంది రాజేష్, రామ్‌కుమార్, స్క్రీనంగ్ టెస్ట్‌కు సంబంధించిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**



ప్రభాతవార్త, బోనకల్ : ఈ నెల 29న జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ పోరాట భవన్‌లో మాజీ ఎంపీపీ చిట్టిమోదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల సందర్భంగా ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కేరళ సీఎం పినరయి విజయన్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ నూటికి 50శాతం పైగా పేదలకు సెంటు భూమి లేదన్నారు. పాలకులు మాత్రం కార్పొరేట్ శక్తులకు వేలాది ఎకరాలు కట్టబెడుతున్నారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినంక ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేట్ పరం చేస్తోందన్నారు. ఇదే క్రమంలో పేదలకు ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మాజీ జడ్పిటీసీ, ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి, కందిమళ్ల రాధ, జొన్నలగడ్డ సునీత, స్పంచ్‌లు కేతినేని ఇందు, నోముల వెంకటనర్సమ్మ, ఆళ్లపుల్లమ్మ, కేవీపీఎస్ నాయకులు ఏసుపోగు బాబు, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యసాధనకు వందరోజులు అతి కీలకం

**- ఏరియా జీఎంలకు దిశానిర్దేశం చేసిన సీఎండీ శ్రీధర్**

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా మిగిలిన వంద రోజులే అతి కీలకమని సింగరేణి సీఎండీ శ్రీధర్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలకు దిశా నిర్దేశం చేశారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలతో ఉత్పత్తికి కొంత ఆటంకం కలిగినప్పటికీ గత నెల నుంచి పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని, ఈ నేపద్యంలో వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని రానున్న వంద రోజుల్లో పూడ్చుకుంటూ ఉత్పత్తి లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలన్నారు. ఈ నెలలో గత 18 రోజులుగా సగటున 2.15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అంతే పరిమాణంలో బొగ్గు రవాణా చేయగలిగామని, అలాగేరికార్డు స్థాయిలో ఒక రోజున 15.4 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను కూడా తొలగించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాం, సత్యనారాయణరావు, అధికారులు సీహెచ్ నరసింహారావు, డీఎస్ ప్రసాద్, జే.ఆల్విన్, సురేష్, సూర్యనారాయణలు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555